ప్రజాశక్తి

శనివారం 16 సెప్టెంబర్ 2023 12 పేజీలు



గుంటూరు



పల్నాడు

ముగింపు దశకు ఖరీఫ్

ముందుకు సాగని సేద్యం - డోలాయనంలో పల్నాడు జిల్లా రైతులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు జిల్లాలో ఈఏడాది రైతులకు అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయి. జూన్, జులై, ఆగస్టు నెలల్లో చాలీచాలని వర్షాలతో సేద్యం ముందుకు సాగలేదు. సెప్టెంబరులో కొంత మేరకు భారీ వర్షాలు కురిసినా భవిష్యత్తులో సాగర్ కాల్వలకు నీరురాకపోతే ఏం చేయాలనే అంశంపై రైతులు డోలాయనంలో ఉన్నారు. ఖరీఫ్ సీజన్



దాదాపుగా ముగింపు దశకు చేరుకుంది. మరో 10 రోజుల్లో

2లో

రూ.రెండు కోట్లతో రైతు బజారు నిర్మాణం

బృందావన్ గార్డెన్స్‌లో 9లో

విక్రయదారులకు తీరనున్న కష్టాలు

దళిత, గిరిజనులపై దాడులను అరికట్టాలి 5లో

29న విజయవాడలో మహాధర్నా

రూ. 34.30 లక్షల బయో స్టిమ్ లెంట్స్ స్వాధీనం 5లో

రైల్వే రక్షణకు ఐక్యంగా పోరాడాలి

ప్రజాశక్తి-గుంటూరు

రైల్వే రంగం పరిరక్షణకు ప్రజలు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.గురుమూర్తి పిలుపునిచ్చారు. 1973 చారిత్రాత్మక రైల్వే సమ్మె సర్ణోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. గురుమూర్తి మాట్లాడుతూ రైల్వే ఒక సామాజిక వ్యవస్థని, ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అందుబాటులో ఉండే వ్యవస్థని చెప్పారు. 1853 నుండి ప్రజలు ఈ రంగాన్ని ఎంతో ఆదరిస్తున్నారని, కానీ గత ప్రభుత్వం కొంత, ప్రస్తుత ప్రభుత్వం మరింతగా రైల్వేను ప్రైవేటీకరిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేటీకరణ వల్ల సామాన్యులకు అందుబాటు ధరల్లో సులభమైన ప్రయాణం సాధ్యం కాదని చెప్పారు.

2లో











రైల్వే రక్షణకు ఐక్యంగా పోరాడాలి

(మొదటి పేజీ తరువాయి)

నియామకాలు తగ్గాయని, 18 లక్షలకుగాను ప్రస్తుతం 9.5లక్షల మంది ఉద్యోగులే పనిచేస్తున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులతో వ్యవస్థను నడిపిస్తోందని, రైల్వే భద్రతను ప్రభుత్వమే నీరుగారుస్తోందని విమర్శించారు. కీలకమైన లోకోపైలెట్ పోస్టులనూ కుదిస్తోందని, 90వేల ఖాళీలున్నాయని, లోకోపైలెట్లకు సిసి కెమెరాలు అభద్రతకు గురి చేస్తున్నాయని, 8 గంటల పనివిధానం అమలు కావట్లేదని వివరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలకు అత్యంత చౌకైన ప్రయాణం అందిస్తున్న రైల్వేలను కేంద్రం ప్రైవేటీకరణకు పూనుకోవటం దారుణమన్నారు. ఉద్దేశపూర్వకంగా లక్షలాది ఖాళీలను భర్తీ చేయట్లేదన్నారు. సుమారు 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. బ్యాంకులు, బీమా, రైల్వే, ఆఖరికి రక్షణ రంగాన్ని కూడా కేంద్రం ప్రైవేటీకరిస్తోందని, దీనిలో భాగంగానే కొత్త పోస్టులు భర్తీ చేయట్లేదని


మాట్లాడుతున్న గురుమూర్తి

విమర్శించారు. అన్ని సంఘాలు, ప్రజలు కలిసి రైల్వేను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఎఐఎల్‌ఆర్‌ఎస్‌ఎ సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జనరల్ సెక్రెటరీ ఎస్.కె.జిలానీ భాషా, డివిజన్ ప్రెసిడెంట్ మన్‌బహుదూర్, జోనల్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీలు జి.వెంకటేశ్వరరావు, కె.ప్రసాద్, నాయకులు కె.రామకృష్ణ, ఎం.సి.శేఖర్, ఆర్‌డి నాయక్ పాల్గొన్నారు.

ముగింపు దశకు ఖరీఫ్

(మొదటి పేజీ తరువాయి)

రబీ ప్రారంభం కానుంది. ఈ దశలో ఖరీఫ్ సాగుఈ ఏడాది పూర్తి నిరాశజనకంగా ఉంది.

పల్నాడు జిల్లాలో 5.12 లక్షల ఎకరాల్లో పంటలుసాగు చేయాల్సి ఉండగా శుక్రవారం వరకు 2.12 లక్షల ఎకరాల్లోనే సాగు జరిగింది. ఇంకా మూడు లక్షల ఎకరాల భూమి ఖాళీగా ఉంది. గుంటూరు జిల్లాలో 3.25 లక్షల ఎకరాల భూమికి 2.20 లక్షల ఎకరాల్లోనే సాగు జరిగింది. దాదాపు లక్ష ఎకరాల్లో ఏ పంటలూ వేయలేదు. సాగర్ ఆయకట్టులో ఇప్పటికే వరికి నీరు ఇవ్వలేమని మంత్రి అంబటి రాంబాబు ప్రకటించారు. ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించినా ఇందుకు సంబంధించిన ప్రత్యామ్నాయ ప్రణాళిక ప్రకటించలేకపోయారు. అయితే మాగాణి భూముల్లో వరి తప్ప ఇతర పంటలు వేసే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు.

సాగర్ ఆయకట్టు పరిధిలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 1.25 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా ఉండగా ఇప్పటివరకు కేవలం 12 వేల ఎకరాల్లోనే వరి సాగు జరిగింది. గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కూడా కుడికాలువ కింద కొంత ఆయకట్టు ఉంది. కాల్వలకు నీరు వచ్చే అవకాశాన్ని బట్టి 40 వేల ఎకరాల్లో వరిసాగు చేయాల్సి ఉన్నా కాల్వలకు నీరు లేకపోవడం వల్ల ఇంతవరకు వరి సాగు చేయలేకపోయారు. సాగర్ ఆయకట్టుపరిధిలో ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌లో ఏ పంటలు వేయాలి? వేసిన పంటలకు అక్టోబరు, నవంబరులో తుపాన్లు వస్తే పంటల పరిస్థితి ఏమిటని రైతులు మధన పడుతున్నారు.

వరి కాకుండా వాణిజ్య పంటలు విస్తారంగా సాగు చేసే సాగర్ ఆయకట్టులోనే ఈ ఏడాది మిర్చి సాగు కూడా సంక్షోభంలో చిక్కుకుంది. ఏటా రెండు లక్షల ఎకరాల్లో మిర్చి సాగవుతుంది. ఈ ఏడాది ఇప్పటివరకు 70 వేల ఎకరాల్లోనే సాగుచేశారు. నవంబరు తరువాత మిర్చికి తప్పని సరిగా రెండు మూడు తడులకు నీటి అవసరం ఉంది. సాగర్ నుంచి నీరురాకపోతే మిర్చి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 4.80 లక్షల ఎకరాల్లో పత్తిసాగు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 1.80 లక్షల ఎకరాల్లోనే పత్తిసాగు జరిగింది. పల్నాడు జిల్లాలో 50 వేల ఎకరాల్లో కందిసాగు చేయాల్సి ఉండగా వర్షాభావంతో కేవలం 8500 ఎకరాల్లోనే సాగు చేశారు. వర్షాభావం ప్రభావంతో రెండు జిల్లాల పరిధిలో ఈ ఏడాది మందగమనంగా ప్రారంభం



అయిన సాగు ఖరీఫ్ సీజన్ ముగింపు దశలో కూడా మొత్తం విస్తీర్ణంలో పల్నాడు జిల్లాలో 40 శాతం, గుంటూరు జిల్లాలో 70 శాతం మాత్రమే సాగు కావడం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది.


వినుకొండ దీక్షలో మాట్లాడుతున్న టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

కొనసాగిన టిడిపి రిలేదీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

టిడిపి అధినే అరెస్టుకు నిరసనగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఆ పార్టీ శ్రేణులు చేపట్టిన రిలేదీక్షలు శుక్రవారమూ కొనసాగాయి. గుంటూరులో తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జి నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పెదకాకాని రోడ్ పరమాయ కుంట వద్ద రిలే నిరాహార దీక్షా నిర్వహించారు. దీక్షలకు జెడ్‌పి మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, టిడిపి రాష్ట్ర కమిటీ నాయకులు మద్దిరాల మ్యాణి, పిల్లి మాణిక్యారావు, దాసరి రాజమాస్టర్, చిట్టిబాబు పాల్గొని సంఘీభావం తెలిపారు. టిడిపి లీగల్‌సెల్ అధ్యక్షులు చుక్కపల్లి రమేష్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, జనసేనకు చెందిన న్యాయవాదులు గుంటూరులోని జిల్లా కోర్టు ప్రాంగణం నుండి పోలీసు పెరెడ్‌గ్రౌండ్ వరకూ నిరసన ర్యాలీ నిర్వహించారు. తెనాలిలో టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణ వెలుపల నిరసన వ్యక్తం చేశారు. తెనాలి


గుంటూరు దీక్షలో టిడిపి శ్రేణులు

పట్టణంలో చేపట్టిన నిరసన దీక్షలో శుక్రవారం ఎమ్మెల్సీ పి.అనురాధ, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. తాడేపల్లిలోని టిడిపి కార్యాలయంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు విలేకర్లతో మాట్లాడి చంద్రబాబు అరెస్టును ఖండించారు. మంగళగిరిలో దీక్షలు మూడో రోజు చేరాయి. గౌతమ్ బుద్ధ రోడ్ లోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన దీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. వినుకొండ పట్టణంలోని శివయ్య స్తూపం వద్ద టిడిపి శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడోరోజుకు చేరాయి. సాయంత్రం దీక్షలను టిడిపి జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విరమింపజేశారు. శిబిరం వద్దకు జీవీ ఆంజనేయులు రాకుండా అడ్డుకునేందుకు పోలీసులు యత్నించినా ఆయన ద్విచక్ర వాహనంపై వచ్చారు. పెదకూరపాడు దీక్షా శిబిరంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడారు. సత్తెనపల్లి కోర్టు వెలుపల టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు నిరసన తెలిపారు. అనంతరం తాలూకా సెంటర్లో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని రామకృష్ణాపురం అడ్డరోడ్డు వద్ద దీక్షలును తెలుగు యువత నాయకులు మన్నెం శివనాగమల్లేశరరావు ప్రారంభించారు. విజయపురిసౌత్ రిలేదీక్షల్లో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడారు.

వినాయక విగ్రహ కమిటీలతో సమావేశం



కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సిఐ షేక్ అన్వర్ బాషా

వినాయక విగ్రహ కమిటీలతో సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక చవితి పండుగ సందర్భంగా పందిళ్లు/మండపాలు ఏర్పాటు చేసే కమిటీలతో పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం కొత్తపేట సిఐ షేక్ అన్వర్ బాషా సమావేశం నిర్వహించారు.మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఒ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, పోలీసు శాఖ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. మండపం వద్ద తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు ను ఖచ్చితంగా పాటించి, ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని చెప్పారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కమి టీలు బాధ్యతలు తీసుకోవాలని, రోడ్ల పై ట్రాఫిక్ కు అంత రాయం కలగకుండా, మండపాలు వద్ద ఇసుక,నీళ్ళ బకెట్లు నిల్వ ఉంచుకోవాలన్నారు. మండపాలలో విలువైన వెండి, బంగారం, నగదు రాత్రి వేళల్లో ఉంచవద్దని, . ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే తమ దృష్టికి తీసుకు రావాలని సిఐ తెలిపారు .

ప్రజాశక్తి - కొల్లిపర

వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కొల్లిపర ఎస్సై ఆర్ రవీంద్రారెడ్డి తెలిపారు. కొల్లిపరపోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా విగ్రహాలను ఏర్పాటు చేసే క్రమంలో ఐదుగురు ఆపైన కమిటీ సభ్యులుగా ఏర్పడాలన్నారు. ప్రతిరోజు మండపం వద్ద కమిటీ సభ్యులు ఒకరు లేదా ఇద్దరు రాత్రి సమయంలో ఉండాలన్నారు వివాదాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండగ జరుపుకోవాలని అన్నారు.



మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్ ఆంజనేయులు

ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలతో ఆర్థిక నేరాలకు చెక్

ప్రజాశక్తి-తెనాలి

ఆర్థిక మోసాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడ తాయని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ఆంజనేయులు అన్నారు. పట్ట ణంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఏర్పాటు సం దర్భంగా స్థానిక కార్యాలయంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూని యన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు శాఖవారి సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసం గించారు. తెనాలితో పాటు తాడేపల్లి, మంగళగిరి కేం ద్రాల్లో కూడా ఆర్థిక అక్ష రాస్యత కేంద్రాలు ఏర్పాటైనట్లు చెప్పారు. ఆయా కేంద్రాల్లో ఇరువురు చొప్పున కౌన్సిలర్లు ఉంటారని, వారు ప్రజలకు ఆర్థిక మోసా లపై అవగాహన కల్పిస్తారని అన్నారు. అలాగే, బ్యాంక్ అకౌంట్ ప్రారం భించేందుకు, వివిధ రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసేందుకు వారు స్వచ్ఛందంగా సహకరిస్తారని చెప్పారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా కేంద్రాల కౌన్సిలర్లు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.



రాజారెడ్డి, అంబరీషుడు ను సత్కరిస్తున్న చైర్ పర్సన్

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు అభినందన సభ శుక్రవారం చెంచుపేట కెఎస్ఎం హైస్కూల్లో నిర్వ హించారు. ఇటీవల ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపా ధ్యాయులను సత్కరించిన సంగతి తెలి సిందే. కెఎస్ఎం హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు కప్పల రాజారెడ్డి సత్కారం పొందిన వారిలో ఉన్నారు. అంబరీషుడు కూడా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఇరువు రిని శుక్రవారం పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నసీం అధ్యక్షతన సత్కరించారు. వారి సేవలను ప్రశం సించారు. కార్యక్రమంలో మండల విద్యాధి .కారి–2, జయంతి బాబు, కౌన్సిలర్ గోగిరెడ్డి మానసారెడ్డి, స్టాఫ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, పద్మజ, రమేష్ ,రామయ్య, భాస్కర్, బోస్ పాల్గొన్నారు.

'పవన్ కల్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తుం'

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్: పెదకాకాని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వీరెళ్ల వెంకటేశ్వరరావు అధ్య క్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమా వేశంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్, తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేయా లని తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం, ఆమోదం చేసినట్లు తెలిపింది.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 18,113
మిర్చి ఎగుమతి	: 20,485
మిర్చి నిల్వ	: 9,274

మిర్చి ధరలు

రూపాయలలో

334	11,000 - 23,500
నెం.5	10,500 - 18,000
273	18,200 - 19,000
341	14,000 - 22,000
	నాన్ ఎసి
తేజ	9,500 - 24,000
బడిగి	13,000 - 26,000
దేవనూరు డీలక్స్	17,000 - 19,000
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	10,000 - 22,500
341	16,500 - 22,000
4884	19,500 - 19,500
తేజ	10,000 - 24,000
బడిగి	14,000 - 24,000
తాలుకాయలు	7,500 -13,000

పొన్నూరు రోడ్డులో వచ్చే వాహనాల దారి మళ్లింపు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ



మాట్లాడుతున్న ట్రాఫిక్ సి.ఐ శ్రీనివాసరావు

నగరంలోని కోడిగుడ్డు సత్రం వద్ద డ్రైనేజ్ కల్వర్ట్ నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ఆదివారం వాహ నాలను మళ్లిస్తున్నట్లు ఈస్ట్ ట్రాఫిక్ సి.ఐ శ్రీనివాస రావు తెలిపారు. పొన్నూరు రోడ్డు నుండి గుంటూరు సిటీలోకి వచ్చే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు ఏటు కూరు బైపాస్ నుండి నగరంలోకి మళ్లిస్తామని చెప్పారు. అదేవిధంగా పొన్నూరు రోడ్డు నుండి వచ్చే ఆటోలు, మోటార్ సైకిళ్లు, కారులు, చిన్న వాహనాలను కోడిగుడ్డు సత్రం దగ్గర కుడివైపునకు తిరిగి పాత గుంటూరు పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మీదుగా ఎన్‌టిఆర్ బొమ్మ సర్కిల్ నుండి ఆర్‌టిసి బస్టాండ్ కు వెళ్లాలని సూచించారు. బస్టాండ్ నుండి పొన్నూరు వైపునకు వెళ్లే వాహనాలు ఎప్పటి లాగానే వెళ్ళవచ్చని, బస్టాండ్ నుండి మునిసిపల్ ఆఫీస్ వైపనకు వెళ్లే వాహనాలు ఎన్‌టిఆర్ సర్కిల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వైపుగా కొత్త అన్న క్యాంటీన్, పాత గుంటూరు పోలీస్ స్టేషన్ వెనుక రోడ్డు నుండి వెళ్లాలని చెప్పారు.

ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌పై అవగాహన అవసరం



పెదవడ్లపూడిలోని విజిత హైస్కూల్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లోని ఇసిఇ ఔత్సాహిక పాఠశాల విద్యార్థుల కోసం 'ఇంట్రడక్షన్ టు ఎలక్ట్రానిక్స్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదవడ్లపూడిలోని విజిత హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రేడ్ స్థాయిల నుండి 150 మంది విద్యార్థులతో విభిన్నమైన సమావేశానికి స్వాగతం పలికారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం. సుమన్, డాక్టర్ కె. సిహెచ్. శ్రీ కావ్య టీమ్ పల్స్ సలహాదారు,టీమ్ పల్స్ ఇన్‌చార్జి పి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యా ర్థులను వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావులు అభినందించారు.0

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్



ద్విచక్ర వాహనాన్ని ఇసుక లారీ ఢీ కొట్టిన సంఘటన సత్తెన పల్లి మండలం రామకృష్ణాపురం అడ్డరోడ్డు వద్ద శుక్రవారం జరి గింది. ఈ ప్రమాదంలో మేడి కొండూరు మండలం పాలడుగు కి చెందిన కంచేటి సురేంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. సత్తెనపల్లి నుండి పాలడుగు వెళుతున్న ద్విచక్ర వాహ నాన్ని, సత్తెనపల్లి నుంచి అమరావతి వెళుతున్న ఇసుక టిప్పర్ ఢీ కొట్టింది. బైక్‌పై ప్రయా ణిస్తున్న సురేంద్ర కుడికాలు విరిగింది. క్షతగాత్రుడిని గుంటూరు తరలించారు. రూరల్ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వీడియోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-తెనాలి

ఇటీవల హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ యాక్సిడెంట్ లో మరణించిన విడియోగ్రాఫర్ మల్లెల వెంకట్ కుటుంబ సభ్యులకు ది విడియో గ్రాఫర్స్ అండ్ ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రూ.86 వేలు ఆర్థిక సాయం అందించారు. హైదరాబాద్ లో ఈ నెల12వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకట్ కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ 14వ తేదీన మృతి చెందాడు. బుర్రిపాలెం కు చెందిన మల్లెల వెంకట్(32) తండ్రి విల్సన్ కు శుక్ర వారం అసోసియేషన్ సభ్యులు సంస్థ కార్యాలయంలో ఈ నగదును అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పిల్లి ఫ్రాంక్లిన్, దాసరి శ్రీనివాసరావు, తోట శ్రీనివాసరావు, సభ్యులు నాగరాజు, సాంబయ్య, చైతన్య, ఎన్ఆర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు గణితం మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 120 మంది విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప ఆధ్వ ర్యంలో విద్యార్థులకు అందజేశారు. తన మాతమూర్తి కాకు మాను కిరీటమ్మ జ్ఞాపకార్థం రూ.6000 విలువచేసే గణితం మెటీరియల్‌ను అందజేసినట్లు పాఠశాల గణితం ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప తెలిపారు. పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థినీవిద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఈ గణితం మెటీ రియల్ ఎంతగానో దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో పి.బుజ్జిబాబు, డివి రమణమ్మ, సుందర్ రాజు, రామచంద్రరావు, సుజాత, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'పెరటి తోటల పెంపకం' పై శిక్షణ

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మంగళగిరిలోని ఎర్రబాలెం లో ఉన్న నాగలక్ష్మి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కిషోర్ బాలికలకు పెరటి తోటల పెంపకం అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కేవీ శాంతి శ్రీ మాట్లాడుతూ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న ఖాళీ స్థలాల్లో పెరటి తోటలు పెంచాలని చెప్పారు. ఈ తోటల పెంపకం వలన ఇంట్లో విడుదలైన హానికర వాయువులు సిఒటు మొదలైనవి మొక్కలకు ఉపయోగపడతాయని, అవి పిండి పదార్థాలు తయారు చేసు కొని మనకు అవసరమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు. ఇంట్లో అందరికీ ఆరోగ్యకరమైన వాతావరణ ఉంటుందని ఇంటి అందం మరింత పెరుగుతుందని వివరించారు. స్వచ్ఛమైన కూరగాయలు మన



సొంతం అవుతాయని అన్నారు. పెరటి స్థలాల్లో పురుగుమందులు చలకుండా పెంచవచ్చని చెప్పారు. మన ఇంటి పరిసరాల్లో ఉన్న పెరట్లో మొక్కలు కూరగాయ మొక్కలు వేసుకోవాలని సూచించారు. ఇందుకు మనకు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని వివిధ భాగాలకు విభజించి వాటిలో ఆకుకూరలు ఒకవైపు, కాయగూరలు మరోవైపు పెంచుకోవచ్చని తెలిపారు. ఇలా పండిన కూరగాయల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని, విద్యార్థులు పాఠశాలల నుంచి రాగానే మొక్కలకు నీళ్ల పోయడం, కలుపు తీయడం వంటి పనులు చేయవచ్చని తద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టిం చుకోవచ్చని అన్నారు. మహిళా అధ్యయనం కేంద్రం పరిశోధ కులు శిఖరం చౌరబండరాజు పెరటి తోటల పెంపకం ఒక హాబీగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం ఉద్యోగులు డాక్టర్ జ్యోతి, చుక్కా, షరీఫ్, అహ్మద్, బ్రహ్మారెడ్డి పాఠశాల సిబ్బంది, అంగన్వాడి సూపర్‌వైజర్ వేణుకుమారి, అంగన్వాడీ టీచర్లు జయశ్రీ ,చాముండేశ్వరి, సత్య వతి, సంతోషం ,నజ్రిన్, శివనాగమని, సులోచన రాణి ,చంద్రమ్మ పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం కేంద్రంపె ఒత్తిడి తేవాలి

ప్రజాశక్తి - చేబ్రోలు:

ఎస్సీల రిజర్వేషన్లు వర్గీకరణ కోరుతూ దేశవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి జాతీయ కమిటీ ఆదేశాల మేరకు చేబ్రోలు మండల కేంద్రంలో మహా రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ పొన్నూరు ఇన్‌ఛార్జి మురికిపూడి హృదయరాజు మాదిగ మాట్లాడుతూ మాటకు కట్టుబడి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం కేంద్రంపై సీఎంజగన్ ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, నరసరావుపేట
ఐ.పి. నెం. 18/2022

బిట్వీన్
శిఖాకొల్లి చౌడేశ్వరరావు ... పిటీషనర్
ఎదిరి
గూడపాటి శివరామకృష్ణ మరి 22 ఇతరులు
.... రెస్పాండెంట్స్

ఆర్1)గూడపాటి శివరామకృష్ణ, తండ్రి సాంబశివరావు, హిందూ, వడ్డీవ్యాపారం, 47 సం॥లు, గుత్తావారిపాలెం, యడ్లపాడు మండలం
ఆర్6)రేగుల పరమేశ్వరరావు, తండ్రి : వెంకట సుబ్బయ్య, హిందూ, వ్యాపారం 50సం॥లు, ఆర్/ఓ, 54-1-162, కేరఫ్ లావు సుబ్బయ్యగారి మిల్లు, పెట్రోలుబంక్ దగ్గర, ఏటుకూరు, గుంటూరు.

పై నెంబరు ఐ.పి.లో మీరు కోర్టువారు పంపిన నోటీసులు అందుకొనుట లేదు. కోర్టువారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఐ.పి. ది. 22-9-2023 తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాదుల ద్వారా గానీ ఆ రోజు ఉదయం 10-30 గం.లకు శ్రీ యుత కోర్టువారి ముందు హాజరై తమ ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల మీ పరోక్షములో శ్రీయుత కోర్టువారు తీర్మానం చేయగలరు.
వాయిదాతేది : 22-9-2023
ఉదయం 10-30 గం.లకు

సోలా శంకర్,
న్యాయవాది, తెనాలి.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన గుంటూరుజిల్లా, మంగళగిరి మండలం, నవులూరు గ్రామం, మక్కెవారి పేట, డోర్ నెం. 3-598/1రు కాపురస్తుడు (లేటు) ఈపూరి ప్రసాదరావు గారి కుమారుడు ఈపూరి నాగరాజు అను వారు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

నా క్లయింట్ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా యజమాని అయివున్నారు. నా క్లయింట్ సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజు అనగా శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం. 366/1977 రుగా తేది : 22-3-1977ను మరియు ఇతర కాగితనములను ఒక కవర్ నందు పెట్టుకొని జిరాక్స్ తీయించుకొను నిమిత్తం ఇంటినుండి బయలుదేరి మంగళగిరి బస్టాండ్ వద్ద గల జిరాక్స్ తీయించుకొని వచ్చిన కవర్ మరియు అందులోని ఒరిజినల్ దస్తావేజు, ఇతర కాగితములు కనబడి వుండలేదు. వెంటనే సదరు ఒరిజినల్ దస్తావేజు గురించి చుట్టుపక్కల వెతికిననూ, విచారించిననూ సదరు దస్తావేజు దొరికియుండలేదు. కావున పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల, ఈ దిగువ తెలిపిన అడ్రస్సుకు స్వయంగా గానీ, రిజిష్టరు పోస్టు ద్వారా గానీ అందజేయగలరు. అట్లుగాన సదరు దస్తావేజు దొరికిన వ్యక్తి ఎవరైననూ, వాటిని ఉపయోగించి ఎట్టి లావాదేవీలు జరిపిననూ అవి నా క్లయింటునకు బైండు చేయజాలవని మరియు అట్టి వారిపై నా క్లయింటు చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని ఇందుమూలంగా యావన్మందికి తెలియేయటమైనది.

షెడ్యూలు:- గుంటూరు డి. మంగళగిరి సబ్- డి॥ యిలాకా మంగళగిరి మండలం, నవులూరు గ్రామపంచాయతీ ఏరియాలో చేరిన నవులూరు గ్రామంత ఆలూకు డి.నెం. 199/ఇ1 రు గల చ.గ. 271లునకు హద్దులు.
తూర్పు : సర్కారుడొంక హద్దు లిం. 86.0లు
దక్షిణం : సర్కారు డొంక హద్దు లిం. 67.0లు
పడమర : మురికిపూడి రాహేలుగారి స్థలం హద్దు లిం.85.0లు
ఉత్తరం : వేమూరి యాకోబు వగైరాల భూమి హద్దు లిం. 63.0లు
ఈ హద్దుల మధ్య చ.గ. 271లు లేక చ.మీ. 226.60ర్లు స్థలం మాత్రం

మంగళగిరి **బుల్లా రమేష్‌బాబు,**
ది.14-9-2023 **అడ్వకేట్, నోటరీ,**
మంగళగిరి. సెల్: 9394076578

మహారాజశ్రీ తెనాలి XIth అడిషనల్ డిస్ట్రిక్ట్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 60/2021 ఇన్ ఓ.యస్.నెం. 108/1998

బిట్వీన్ :
Nannapaneni Madhukar
and others ...DHRs
ఎదిరి
Sri Krishna Theatres Co Tenali Rep by its Managing Partner, Late Sri Araveti Phani Chakravarthy, Tenali and others ... JDRs
To,
JDR14 : Padarthi Srinivasa Rao, S/o Narayana Rao, Ganganamma pet, Tenali,
JDR 17 : Araveti Sundeep, S/o Late Phani Chakravarthi, D.No. 21-6-10, Park Road, Ramalingeswara Pet, Tenali.

పై నెంబరు ఇ.పి.లో రూల్ 54 నోటీసు నిమిత్తం మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 4-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా : 4-10-2023 **ఆర్.బి.రామశాస్త్రి,**
ఎం.అనిల్‌కుమార్,
డిహెచ్‌ఆర్ తరఫు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 9393007735.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 47/2017

బిట్వీన్
సయ్యద్ అహ్మద్ భాను .... వాది
వర్సెస్
షేక్‌మియా ఎలియాస్ బురాన్‌షా (డైడ్) వగైరాలు
... ప్రతివాదులు

నోటీసు

టు, డి6 : షేక్ దిల్‌వార్ తండ్రి :లేట్ షేక్‌మియా, డోర్ నెం. 34-388, బైపాస్‌రోడ్డు, పురుషోత్తమపట్నం, చిలకలూరిపేట మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు 6వ ప్రతివాదివై వున్నారు. సదరు కేసు ది. 25-9-2023కి వాయిదా అయివున్నది. సదరు కేసులో మీకు శ్రీ కోర్టువారు పేపరు నోటీసు నిమితమై మీకు ది. 25-9-2023న వాయిదా వేసినారు. సదరు తేదీన మీరు ఉదయం 10-00 గం.లకు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీ వాదన ఏమైనా వుంటే శ్రీ కోర్టువారి ఎదుట తెలుపుకొనగలరు. అలా చేయని యెడల సదరు కేసును శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించ గలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

వాయిదాతేది: 25-9-2023
స్థలం : చిలకలూరిపేట **ఇట్లు**
తేది: 11-9-2023 **ఎస్.సుధాకరరెడ్డి,**
అడ్వకేట్,
చౌత్రాసెంటర్, చిలకలూరిపేట
సెల్ : 9490897827

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 104/2019

బిట్వీన్
విజయబ్యాంక్, చిలకలూరిపేట బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మేనేజర్ ... ప్లెయింటిఫ్
వర్సెస్
కడియం రమేష్‌బాబు, వగైరాలు ... డిఫెండెంట్స్

నోటీసు

టు,
డి1 : కడియం రమేష్‌బాబు, తండ్రి : వెంకటేశ్వర్లు, టెక్నికల్ ఎడిసి, ఎపిఎస్‌ఆర్‌టిసి డిపో ఆర్/ఓ డోర్ నెం.14-235, సూదావారిపాలెం, చిలకలూరిపేట పోస్ట్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
డి2 : కడియం జయశ్రీ, భర్త : రమేష్‌బాబు, డోర్ నెం.14-235, సూదావారిపాలెం, చిలకలూరిపేట పోస్ట్ మరియు మండలం, పల్నాడుజిల్లా.
డి3 : తులసి రఘురామయ్య తండ్రి: శీతారామయ్య, ఎపిఎస్‌ఆర్‌టిసి డ్రైవర్ చిలకలూరిపేట డిపో, చిలకలూరిపేట పోస్ట్ మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు ప్రతివాదులు అయివున్నారు. సదరు కేసులో మీకు శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు శ్రీ కోర్టువారు పేపరు నోటీసు ద్వారా ఆర్డరు వేసినారు. సదరు దావా ది. 21-9-2023వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ ది. 21-9-2023వ తేదీ ఉదయం 10-00 గం.లకు హాజరై మీ వాదన ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలుపగలరు. అలా చేయని యెడల మీ పరోక్షమున సదరు కేసును శ్రీ కోర్టువారు తీర్మానించగలరని తెలియజేయటమైనది.

వాయిదాతేది: 21-9-2023
స్థలం : చిలకలూరిపేట **ఇట్లు**
తేది: 11-9-2023 **ఎస్.సుధాకరరెడ్డి,**
అడ్వకేట్,
చౌత్రాసెంటర్, చిలకలూరిపేట
సెల్ : 9490897827

ఒరిజినల్ టిసి పోయినది

పొత్తూరి హారిక D/o శివన్నారాయణ డోర్ నెంబర్ 5-43, అబ్బినేనిగుంట పాలెం గ్రామం, పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా కు చెందిన నా యొక్క 2021-2023 విద్యా సంవత్సరానికి చెందిన ఇంటర్మీడియట్ ఒరిజినల్ టి.సి, టి. సి నంబరు 783 ను జిరాక్స్ తీయు నిమిత్తం 04/09/2023 వ తారీకున ఇంటి వద్ద నుండి పెదనందిపాడు కు తీసుకు వచ్చుచుండగా మార్గమధ్యమంలో పోయినవి, ఎంత వెతికినా ఇంతవరకు కనపడలేదు, ఎవరికైనా దొరికిన యెడల ఈ నెంబర్ కు తెలియపరచగలరు,
ఫోన్ నెంబర్ 996356857

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 112/2021

బిట్వీన్
దేనా బ్యాంక్, నౌ బ్యాక్ ఆఫ్ బరోడా, రిప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మేనేజర్, చిలకలూరిపేట.
... ప్లెయింటిఫ్
వర్సెస్
తోట ఆంజనేయులు వగైరా ... డిఫెండెంట్స్

నోటీసు

టు,
డి1 : తోట ఆంజనేయులు, తండ్రి : సుబ్బయ్య, డోర్ నెం. 20-141, పొట్టి శ్రీరాములు వీధి, చిలకలూరిపేట పోస్ట్ మరియు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల దావాలో మీరు మొదటి ప్రతివాదియై వున్నారు. సదరు దావాలో మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు శ్రీ కోర్టువారు పేపరు ద్వారా నోటీసును ఆర్డరు వేసినారు. సదరు దావా ది. 21-9-2023వ తేదీకి వాయిదా అయివున్నది. సదరు తేదీన మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ ది. 21-9-2023వ తేదీ ఉదయం 10-00 గం.లకు హాజరై మీ వాదన ఏమైనా వుంటే శ్రీ కోర్టువారికి తెలుపగలరు. అలా చేయని యెడల మీ పరోక్షమున సదరు కేసును శ్రీ కోర్టువారు తీర్మానించగలరని తెలియజేయటమైనది.

వాయిదాతేది: 21-9-2023
స్థలం : చిలకలూరిపేట **ఇట్లు**
తేది: 11-9-2023 **ఎస్.సుధాకరరెడ్డి,**
అడ్వకేట్,
చౌత్రాసెంటర్, చిలకలూరిపేట
సెల్ : 9490897827

NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE: GUNTUR
I.A.NO:307/2023 IN O.S .NO: 1/2013

Between:
Panchumarthi Vasudeva Rao(died) & Others Petitioners/D-2to D-4
and
Muvva Sailaja(Plaintiff) & Others
.... Respondents
To.
R-2: Yarava Padmaja, W/o.Venkateswara Reddy,R/o.Door No: 4-12-33/2,Koritepadu, Guntur

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం: 307/2023 ను Advocate Commissioner గారిని Examine నిమిత్తము దాఖలు చేసిన పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:21-09- 2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:21-09-2023

జి.వి.రమణ, కె.పద్మశ్రీ,
పిటీషనర్లు / 2 నుండి 4వ ప్రతివాదులు
తరపు న్యాయవాదులు,
గుంటూరు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL. (PRINCIPAL DISTRICT JUDGE) AT: KHAMMAM
M.A.T.O.P.NO 121 OF 2022

BETWEEN:-
Banne Venkateswara Rao..ClaimPetitioner
AND
Kalva Shiva & Others ...Respondents
To.
Kalva Shiva S/o.China Lingaiah, Age: 36 years, Occ : Driver of the Lorry Bearing No. AP 39 TK-7222, R/o.H-No:26-31-99, 5th Lane, A.T.Agraharam.Guntur District - 522004.

Take Notice that the above named Claim Petitioner have filed the above O.P against the respondents claiming compensation The above case a stands posted to 11-10-2023 for your appearance. Therefore, for you are here by directed to appear before the Hon'ble court on 11-10-2023 at about 10-30 A.M in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you .

/ / by order of the Hon'bie court / /

Dt.14-9-2023
Khammam

Yeginati Nageswara Rao,
Advocate, Khammam
Cell : 98483 68823.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL. (1st ADDITIONAL DISTRICT JUDGE) AT: KHAMMAM
M.A.T.O.P.NO 272 OF 2022

Between :
Kolilapogu Krishna Bhavani and another
... Claim petitioner
AND
Suresh Babu. K & Others ... Respondents
To.
Suresh Babu.K, S/o. Pentaiah, Age: 44 years, Occ: Driver of the Lorry Bearing No. AP 16 TX-6359, R/o.D-No:5-66, Atmakur Village, Mangalagiri (Mandal), Guntur Dr 522603

Take Notice that the above named Claim Petitioner have filed the above O.P. against the respondents claiming compensation. The above case is stands posted to 17-10-2023 for your appearance. There fore, you are here by directed to appear before the Hon'ble court on 17-10-2023 at about 10-30 A.M. in person or through an advocate without fail. Failing which the matter will be decided ex-parte against you.

/ / by order of the Hon'ble court / /

14-09-2023
Khammam.

Yeglnati Nageswara Rao,
Advocate, Khammam
CELL.No.98483 68823

IN THE COURT OF THE PRINCIPLE SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S. 264/2021

Between :
Pilla Amaranath .... Plaintiff
Vs
1. Gadamsetty Sivaiah (died)
2. Gadamsetty Adilakshmi
3. Gadamsetty Kumar
4. Gadamsetty Kiran Babu

Kona Mess, Bradipeta, 4/16,
Guntur - 522002 .... Defendants

పై నెంబరు దావాను చనిపోయిన Gadamsetty Sivaiah గారు ప్లెయింటిఫ్ వద్ద పుచ్చుకున్న దావా మొత్తము చెల్లించమని దాఖలు చేసినారు. సదరు Gadamsetty Sivaiahగారు 26-2-2022న చనిపోయినందున వారి యొక్క వారసులైన 2 to 4 Defendants సదరు Gadamsetty Sivaiahగారి ఎస్టేట్‌ను మీరు అనగా 2 to 4 Defendants యొక్క స్వాధీన హక్కుభుక్తములలో ఉన్నందున సదరు దావా మొత్తమును ప్లెయింటిఫ్‌కు చెల్లించమని ఈ నెంబరు దావాను దాఖలు చేయగా ది. 6-10-2023న ఎవరికైనా అభ్యంతరములు వున్న యెడల పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై తెలుపుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

విజయవాడ.
ది.12-9-2023 **Beeram SubbaRao,**
Advocate for Plaintiff

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
ఓ.యస్.నెం. 56/2020

బిట్వీన్
వున్నం సాంబశివరావు ... వాది
మరియు
వేముల రామలింగేశ్వరరావు ... ప్రతివాది
టు : ప్రతివాది : వేముల రామలింగేశ్వరరావు, తండ్రి : రోశయ్య, ఆర్/ఓ, డోర్ నెం. 6-434, జానపాడు గ్రామం, పిడుగురాళ్ల మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాను వాది ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం మీపై దాఖలు చేసియున్నారు. సదరు దావా యందు జానపాడు గ్రామపంచాయతీలోని డోర్ నెం. 6-434గా కలిగిన య.0.02 సెంట్లలో సిమెంటు రేకులకప్పు కలిగిన ఇంటిని జప్తు చేయమని పిటిషన్ నెం. 199/2020ను దాఖలు చేయగా, సదరు దావా మరియు జప్తు పిటీషన్‌కు సంబంధించిన సమన్లు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన దావాలో మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది. 18-9-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొన వలసినది. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

వాయిదాతేది: 18-9-2023

యం.శ్రీనివాసరావు,
వాది తరపు న్యాయవాది,
పిడుగురాళ్ల.



దుగ్గిరాలలో మాట్లాడుతున్న ఈమని అప్పారావు



పెదనందిపాడులో మాట్లాడుతున్న పాశం రామారావు

దళిత, గిరిజనులపై దాడులను అరికట్టాలి

29న విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయండి : రౌండ్‌టేబుల్ సమావేశంలో పాశం రామారావు, ఈమని అప్పారావు

ప్రజాశక్తి-పెదనందిపాడు : స్వాతంత్ర్యం వచ్చి 75యేళ్లు గడిచినా నేటికీ దళితులపై దాడులు, వివక్ష కొనసాగుతున్నాయని కెవిపిఎస్ గూంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు తెలిపారు. శుక్రవారం పెదనందిపాడులో తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో కెవిపిఎస్, వ్యకాస ఆధ్వర్యంలో నాయకులు కొత్త వెంకట శివరావు ఆధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతు కులవివక్ష, అంటరానితనం నిర్మూలనపై ప్రభుత్వమే ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలని రామారావు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు సెంట్లు ఇంటి స్థలం, రెండు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. దళిత, గిరిజనులకు ఉచిత విద్యుత్ అందించాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక దళితులు, గిరిజనులపై దాడులు పెరిగాయన్నారు. మణిపూర్‌లో మనువాదుల చేతుల్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేయటం యావత్ భారతదేశాన్ని తలదించుకునేలా చేసిందన్నారు. ఈ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం దారుణమన్నారు. అంతేకాకుండా భారత రాజ్యాంగంలో మౌలిక హక్కులను కాలరాచి, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. మన రాష్ట్రంలో కూడా దళితులపై దాడులు పెరిగిపోయాయాన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టంలో సవరణలు తీసుకువచ్చి దళితుల హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని తెలిపారు. వీటిని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని కోరారు, ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పటిష్టం చేయాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి దళితులకు న్యాయం చేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కులవివక్ష, అంటరానితనంపై ప్రభుత్వమే ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఈనెల 29వ తారీఖున విజయవాడలో జరిగే మహా ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని దీనివలన రిజర్వేషన్లు అమలు కావని తెలిపారు, జాతీయ నూతన విద్యా విధానం వల్ల దళిత విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుందని తెలిపారు. ఈ విధానాలను వ్యతిరేకించాలని కోరారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి కనీసం వందరోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, బండి శంకరయ్య, చుక్కా యానాదులు, కాపు వెంకట సుబ్బారావు, సిఐటియు మండల కార్యదర్శి పి భువనేశ్వరి, పద్మ, పి సలీం, ఎస్ఎఫ్ఐ నాయకులు కొలకలూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద దౌర్జన్యాలు పెరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అన్నారు. స్థానిక షాదిఖానాలో శుక్రవారం దళితుల హక్కులు సామాజిక న్యాయం అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటికీ దళితుల సమస్యలు పరిష్కారం కాలేదని, రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులు అమలు కావడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం వారి హక్కులను నిర్వీర్యం చేస్తుందన్నారు. దళితుల మీద ముఖ్యంగా స్త్రీల మీద దాడులు పెరిగాయన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రజల వద్దకు వెళ్లి సంతకాలు సేకరించి ఈనెల 29వ తారీఖున విజయవాడలో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 4వ తేదీన ఢిల్లీ పార్లమెంట్ వద్ద దీక్ష చేయనున్నారని ఈ దీక్షలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, వై బ్రహ్మేశ్వరరావు, ఎన్ యోగేశ్వరరావు, షేక్ సుభాని, వై శివయ్య, షేక్ కరీముల్లా, బి అమ్మిరెడ్డి, పెరవలి పాములు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం మాట నిలబెట్టుకోవాలి

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

అసెంబ్లీ సాక్షిగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని పారామెడికల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ వి. రమేష్ బాబు శుక్రవారం డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు అవుతున్న 2019 జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని మరిచి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బాధలు గాలికి వదిలేసారన్నారు. ఆంధ్రప్రదేశ్ ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మూడు క్యాడర్ల ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు డిసెంబర్ నాటికి 3 వేలు పెంచి చేతులు దులుపుకొని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. పారామెడికల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున దీనిని తీవ్రంగా ఖండిస్తు సమాన పనికి సమాన వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరగకపోతే భవిష్యత్తు కార్యచరణలో ప్రజా సఘాల మద్దతుతో ఆందోళన నిర్వహిస్తూ కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

కాల్వకట్ట వాసులకు నోటీసులు

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని అమరారెడ్డినగర్ వాసులకు ఇరిగేషన్ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. అమరారెడ్డినగర్‌తో పాటు యర్ర మస్తాన్‌రెడ్డి, మదర్ థెరిస్సా కాలనీ వాసులకు కూడా నోటీసులు అందజేశారు. నివాసం ఉటుంటున్న పేదల ఇళ్లను వారం రోజుల్లో తొలగించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కృష్ణా పశ్చిమ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు కార్యాలయం (తెనాలి) అధికారులు ఈ నోటీసులు జారీ చేశారు. గత 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో పేదలు నివాసం ఉంటున్నారు. వారికి పంచాయతీ, తరువాత వచ్చిన మున్సిపాలిటీ అధికారులు మంచినీరు, విద్యుత్, సిమెంటు రోడ్లతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారు. గతంలో కూడా ఇలాగే నోటీసులు ఇచ్చి పేదల ఇళ్లను ఖాళీ చేయాలని అధికారులు భయభ్రాంతులకు గురి చేశారు. సిపిఎం, ఇతర రాజకీయ పార్టీల నాయకులు పేదలకు అండగా నిలిచారు. ఇప్పటికిప్పుడు తమను ఖాళీ చేయమంటే ఎక్కడకు వెళ్లాలని పేదలు ప్రశ్నిస్తున్నారు. రాజధానిలో భాగమైన ఉండవల్లిలో కూడా నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డివి భాస్కరరెడ్డి, సోలా ముత్యాలరావు, సుబ్బారావు, వై.బర్నబస్, డి.యోహాన్, బి.గోపాల్‌రెడ్డి, కె.వెంకటయ్య పాల్గొన్నారు.



అధికారులు జారీ చేసిన నోటీసులు చూపుతున్న స్థానికులు

ఎక్కడున్న వారికి అక్కడే పట్టాలివ్వాలి : సిపిఎం

తాడేపల్లి పట్టణంలోని ఇరిగేషన్ పోరంబోకు, కాలవకట్ల మీద అసైన్డ్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలందరికీ ఎక్కడ నివాసం ఉంటున్న వారికూ అక్కడే పట్టాలివ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆ మేరకు శుక్రవారం ఆయా ప్రాంతాల్లో సిపిఎం నాయకులు పర్యటించి ప్రజల అభిప్రయాలు తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ల తొలగింపు కార్యక్రమం అంగీకరించేదిలేదని, బాధితులను సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ప్రత్యామ్నాయం చూపకుండా తొలగిస్తే ఊరుకోం : సిపిఎం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్ : పిడబ్ల్యుడి కాల్వకట్టలపై ఇల్లు వేసుకున్న పేదలకు ఇళ్లకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇల్లు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం అన్యాయమని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎం టి ఎం సీ పరిధిలోని కుంచనపల్లి మదర్ తెరిసా నగర్ లో సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు తో కలిసి ఆయన పర్యటించారు. మదర్ తెరిసా కాలనీవాసులను నీటి పారుదల శాఖ కృష్ణ పశ్చిమ ఇంజనీరింగ్ కార్యాలయం అధికారులు ఇల్లు ఖాళీ చేయమని నోటీసులు ఇవ్వడం పై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు పిడబ్ల్యుడి కాల్వ కట్టల పై నివాసం ఉండే వారికి ఉన్నచోటనే స్థలాలు రెగ్యులర్ చేసి పట్టాలివ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా గత రెండు నెలల క్రిందట వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెప్పి రాజధాని ప్రాంతంలో కేటాయించిందని అన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల విషయంలో తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కోర్టు నుండి నోటీసులు రావడంతో ఇళ్ల స్థలాల ప్రక్రియ నిలిపేసారని అన్నారు. దీంతో పేదల ఇళ్ల స్థలాలు నిలిచిపోయాయని అన్నారు. మరలా కాల్వ కట్టలపై సంవత్సరాల తరబడి నివాసం ఉండే వారికి ఇల్లు ఖాళీ చేయమని చెప్పడం దుర్మార్గమన్నారు. నోటీసు అందిన ఏడు రోజులలో ఇల్లు ఖాళీ చేయమని చెప్పడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు మండిపడ్డారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం కల్పిస్తామని చెప్పిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పేదల ఇల్లు కూల్చేందుకు పూనుకోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. తక్షణమే పేదలకు ప్రత్యాన్మాయం చూపించేంతవరకు ఇళ్లను ఖాళీ చేయించడం ఆపాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ నాయకులు అమ్మిశెట్టి రామారావు, బిరుదు గడ్డ మోషే పాల్గొన్నారు.





ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటున్న డిఆర్ఒ

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతినెలా 3వ శుక్రవారం నిర్వహించే ఎంప్లాయిస్ గ్రీవెన్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం అన్నారు. నరసరావుపేట కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాల్‌లో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై వినతుల స్వీకరించారు. 15 మంది వినతి పత్రాలను అందజేశారని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.




చేప పిల్లలను నీటిలో వేస్తున్న అధికారులు, నాయకులు

20.89 లక్షల చేపపిల్లల విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం అనుపు కృష్ణా జలాశయంలో 20.89 లక్షల చేప పిల్లలను జిల్లా మత్స్య శాఖ అధికారి ఎస్.సంజీవరావు ఆధ్వర్యంలో శుక్రవారం విడుదల చేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కె.సాయిమార్కొండరెడ్డి మాట్లాడుతూ మత్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ ద్వేయం అన్నారు. చేపల పెంపకంలో ఏపీ ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కె.ముసలయ్య, వ్యవసాయ శాఖ ఏడీ జగదీష్‌రెడ్డి, నాగార్జున సాగర్ మత్స్య శాఖ అభివృద్ధి అధికారి టివిఎ.శ్రీనివాసరావు, ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగికి పిహెచ్‌డి



ప్రజాశక్తి - ముప్పాళ్ల

ఆర్మీ వైద్యశాలలో ఫిజియోథెరపిస్టుగా పనిచేస్తున్న అన్నపరెడ్డి కోటిలింగారెడ్డి పిహెచ్‌డి పట్టా సాధించారని శుక్రవారం మీడియాకు తెలిపారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన కోటిలింగారెడ్డి 1996లో ఆర్మీ మెడికల్ విభాగంలో ఫిజియోథెరపిస్ట్‌గా ఉద్యోగ భాధ్యతలు చేపట్టారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నే ఫిజియోథెరపిలోని పలు అంశాలపై ఆసక్తితో మాస్టర్స్ లెవల్‌లో జార్ఖాండ్ రాష్ట్రం కోడెర్మాలోని క్యాపిటల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా స్పోర్ట్స్ మెడిసిన్ చేశారు. కోర్సు పూర్తి చేసిన కోటిలింగారెడ్డికి వర్సిటీ పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేశారు. కోటిలింగారెడ్డిది వ్యవసాయ కుటుంబం కాగా తండ్రి శ్రీరంగారెడ్డి మరణించగా తల్లి రామలింగమ్మ చాగంటివారిపాలెం గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తున్నారు. ప్రస్తుతం కోటిలింగారెడ్డి సికింద్రాబాద్ లోని ఆర్మీ వైద్యశాలలో ఫిజియోథెరపి విభాగంలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఆయన భార్య ఉమామహేశ్వరి కూడా ప్రైవేటుగా ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కోటిలింగారెడ్డిని బంధువులు,స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

దేశం గర్వించదగ్గ వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య

పలుచోట్ల ఘనంగా ఇంజినీర్స్‌డే

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

దేశం గర్వించదగ్గ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని రాష్ట్ర ఇంజినీర్స్ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకర్‌రెడ్డి అన్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా నరసరావుపేట పట్టణ లైసెన్స్డ్ ఇంజినీర్స్ - సర్వేయర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఇండియన్ మెడికల్ భవనంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. తొలుత స్థానిక పురపాలక సంఘం ప్రాంగణంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ 1939లోనే బలమైన ఇంజినీరింగ్ వ్యవస్థకు విశ్వేశ్వరయ్య పునాది వేశారన్నారు. దేశ భవిష్యత్తు ఇంజినీర్ల సాంకేతిపై ఆధారపడి ఉంటుందని, ఇందులో యువత నైపుణ్యాలు సాధించాలని సూచించారు. నిత్యం ఆవిష్కరణలు రూపకల్పన చేస్తూ సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. విజయ్ గ్రూప్ కన్సల్ట్ ఇంజినీర్ ఉన్నం వేణుగోపాల్ మాట్లాడుతూ తాగుసాగునీటి ప్రాజెక్టులతో నవభారత నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధికి విశ్వేశ్వరయ్య కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ డిఇ కె.హరనాథ్, పట్టణ ప్రణాళికా విభాగపు అధికారి ఎంవి నరసింహా రావు, పట్టణ ప్రణాళికా విభాగపు సూపర్‌వైజర్ కెవి సత్యనారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ముఖ్య కార్యదర్శి ఆర్.సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు బి.వెంకట నారాయణ, నరసరావుపేట పట్టణ ఇంజినీర్స్ సంఘ ముఖ్య కార్యదర్శి బి.శ్రీనివాససింగ్, కోశాధికారి జి.అనిల్, గౌరవ అధ్యక్షులు జిపి రంగయ్య , గౌరవ సలహాదారులు ఆర్.బ్రహ్మయ్య, జిందాల్ పాంథర్ స్టీల్ పి.కిషోర్ పాల్గొన్నారు.



నరసరావుపేటలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఇంజినీర్లు

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి అమలు పరిచిన ఇంజినీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని టైల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఇ వెంకట్ రమణ అన్నారు. ప్రాజెక్టు ఆవరణలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలు వేశారు. డిఇ నాగరాజు, ఎడిఇ గిరిబాబు, మహమ్మద్, ఎఇలు జైపాల్, సుజాత, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన పంచాయతీరాజ్ డిఇ పాశం శ్రీనివాసరెడ్డిని ఎస్సీ ఇ.సుబ్బరాయుడు సత్కరించారు.



రెంటచింతలలోని టెయిల్‌పాంట్ విద్యుత్ ప్రాజెక్టు వద్ద నివాళులర్పిస్తున్న ఇంజినీర్లు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కంటెపూడి వరప్రసాద్‌రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో (నలంంద గ్రూప్) వేడుకలు నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలను, అత్యుత్తమ సాంకేతికతో ప్రజల కోసం ఆయన నిర్మించిన పలు నిర్మాణాలను గుర్తు చేసుకుని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టెక్నికల్ క్విజ్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాసకుమార్, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్రమణ్యం, యుగుందర్‌రెడ్డి, విభాగాధిపతులు పాల్సన్, డాక్టర్ విజయలక్ష్మిరేఖ, శ్రీనివాసరెడ్డి, సుభాని, ఏవోలు షరీఫ్, శివారెడ్డి పాల్గొన్నారు.



యువతతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రతిఒక్కరికీ ఏదోఒక ప్రతిభ ఉంటుంది..

పల్నాడు యుజనోత్సవాల్లో జిల్లా కలెక్టర్ ఎల్.శిశంకర్ - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

యువతలో దాగున్న ప్రతిభను వెలికి తీసేందుకు యువజనోత్సవాలు దోహదం చేస్తాయని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని భువనచంద్ర టౌనుహాలులో యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో శుక్రవారం యువజనోత్సవాలు-2023 నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని, దానిని వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, స్టెప్ సిఇఒ పల్లవి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్, డిఆర్‌డిఎ, చేనేత - జౌళిశాఖ, ఉద్యాన శాఖల స్టాల్‌ను కలెక్టర్ ప్రారంభించారు. పల్నాడు పాటపై శంకర భారతిపురం విద్యార్థుల నృత్యం ఆకట్టుకుంది.

నవోదయంలో 247 దరఖాస్తులు

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా ప్రతినెలా 14వ తేదీన నిర్వహిస్తున్న 'నవోదయం' కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో నిరుద్యోగ యువత నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 247 మంది ఉపాధి అవకాశాలు, బ్యాంకు రుణాల కోసం దరఖాస్తులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న మినీజాబ్ మేళాకు 32 మంది హాజరు కాగా అందులో ఐదుగురు ఎంపికయ్యారు. వీరికి నియామక పత్రాలను కలెక్టర్ అందించారు. నవోదయంలో భాగంగా నకరికల్లు మండలం, ఉదయ్ నగర్‌కు చెందిన పలువురికి బ్యాంకు రుణాలకు సంబంధించి అర్హత పత్రాలిచ్చారు.

ఆరోగ్య సురక్ష పథకం పోస్టర్ ఆవిష్కరణ

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని వైద్యసిబ్బందికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. నరసరావుపేట పట్టణంలోని 2వ వార్డులో శుక్రవారం పర్యటించిన ఆయన ఆరోగ్యశ్రీ యాప్ ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. క్షేత్రస్థాయి సిబ్బందితో మాట్లాడారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి, సచివాలయ అధికారి మహాలక్ష్మి పాల్గొన్నారు.



టాస్ వేసి కబడ్డీ క్రీడను ప్రారంభిస్తున్న ఎంపిపి

క్రీడల్లో రాణించి పేరు తేవాలి

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14, అండర్-17 బాలబాలికలకు ఖోఖో, కబడ్డీలో మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మండలంలోని మునుగోడు, మల్లాది, లింగాపురం, మండపూడి జెడ్‌పి పాఠశాలలతోపాటు, శ్రీరామకృష్ణ హిందూ హైస్కూల్ నుండి క్రీడాకారులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను ప్రారంభించిన ఎంపిపి ఎం.హనుమంతరావు తొలుత కబడ్డీ పోటీల ప్రారంభానికి టాస్ వేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభ సభలో ఎంపిపి మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, విద్యార్థులంతా క్రీడలను తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని సూచించారు. క్రీడలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, అందులో భాగంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనుందని, అందులోనూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ ఈ పోటీలు ఉంటాయన్నారు. ప్రస్తుతం మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిల్లోనూ రాణించి మండలానికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు ఎం.శ్రీనివాసరావు, శివబాబు, హెచ్‌ఎం ఎం.సీతారామాంజనేయులు, వైసిపి నాయకులు పి.శివరామిరెడ్డి, పిఇటిలు వినోద్ కుమార్, సి.అనురాధ, సునీత, హెలినా కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శనివారం 16 సెప్టెంబర్ 2023

మహిళలు ఆర్థికంగా రాణించాలి

- విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ
- మేకా అమరారెడ్డి భవన్‌లో కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



కుట్టుమిషన్లను ప్రారంభిస్తున్న విజయ, పక్కన శ్రీనివాస కుమారి, మురళీకృష్ణ తదితరులు

ప్రజాశక్తి-తాడేపల్లి

కుట్టుశిక్షణ నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా రాణించాలని విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో మహిళా నైపుణ్య శిక్షణా కేంద్రం ఆధ్వ ర్యంలో కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని కాన్ఫడరేషన్ ఆఫ్ అపార్టుమెంట్స్ అసోసియేషన్ తాడేపల్లి (క్యాట్) అధ్యక్షులు జిఎస్‌ఆర్ మోహనరావు ప్రారంభించారు. కుట్టుమిషన్లను ఎంబివికె విజయవాడ బాధ్యులు పి.విజయ, మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కార్యదర్శి శ్రీలక్ష్మి, తాడేపల్లి మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కుట్టు శిక్షకులు ఎస్‌కె నాగూర్‌బి, కేంద్రం నిర్వాహకులు చింతా వెంకటరత్నం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు నైపుణ్య శిక్షణా కేంద్రం నిర్వాహకులు గాదె సుబ్బారెడ్డి అధ్యకత వహించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలు అనేక విధాలుగా తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని అడుగుతున్నారని అన్నారు. అందుకు,విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సహకారం తీసుకని తాడేపల్లిలో జరిగే అన్ని రకాల కార్యక్రమాలకు తాము అండగా ఉంటామని హామీనిచ్చారు. పిన్నమనేని విజయ మాట్లాడుతూ మహిళలకు సంబంధిం చిన అనేక రకాల డిజైన్లను రూపొందించుకుని ముందుకు సాగుతున్న అనుభవాన్ని వివరించారు. క్యాట్ అధ్యక్షులు జిఎస్‌ఆర్ మోహనరావు మాట్లాడుతూ శిక్షణకు వచ్చిన వారి సంఖ్య మేరకు బ్యాంకు అధికారులతో మాట్లాడి సులభ రుణ పద్ధతిలో కుట్టుమిషన్ అందేలా చర్యలు తీసుకుంటా మని హామీనిచ్చారు.దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి మాట్లాడుతూ మహిళలు కూడా ఇంట్లో భర్తకు ఆర్థికంగా చేదోడుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎంటిఎంసి కార్యదర్శి శ్రీలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అందరూ ఒక అడుగు ముందుకు వేస్తే తాను రెండడుగులు ముందుకు వేసి సహ కరిస్తానని అన్నారు. సుందరయ్య నగర్ ఎంకెఆర్ ట్రస్టు నిర్వాహకులు కొట్టె కరుణాకరరావు మాట్లాడుతూ వ్యక్తిగత అవసరాలు, కుటుంబ అవసరాలు తీర్చడానికి మహిళలు కుట్టుమిషన్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. ముందుగా కుట్టుమిషన్‌ను కనిపెట్టిన విలియమ్స్ హావే చిత్రపటానికి టీనేజ్ టైలర్స్ గంజి శ్రీనివాసరావుతో పాటు పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో డి.కోదండ రామయ్య, బి. రామారావు పాల్గొన్నారు.



డ్రైనేజ్ కాల్వకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్ తదితరులు

డ్రైనేజ్ కాల్వలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - దుగ్గిరాల

డ్రైనేజ్ కాల్వలకు తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. తెనాలి రూరల్ మండలం కొలకలూరుకు చెందిన 13 వ వార్డులో కొంత భాగం దుగ్గిరాల అలీ నగర్ లో ఉంది. దీంతో ఆయన దుగ్గి రాల వచ్చి కొలకలూరు గ్రామ పరిధిలో రూ.9 లక్షలతో నిర్మాణం చేపట్టిన డ్రైనేజ్ కాల్వలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తెనాలి రూరల్ మండల ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేపడతామన్నారు.కార్యక్రమంలో కొలకలూరు ఎంపిటిసి చక్కా సీతమ్మ, ఆర్.రవిబాబు, మన్యం ప్రభాకర్, స్థానికులు షేక్ బాషా అన్సారి జబీర్ నశీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు ఎం.రవి

పరస సత్యనారాయణ జీవితం ఆదర్శప్రాయం

ప్రజాశక్తి - తుళ్లూరు

సిఐటియు ఉద్యమ నిర్మాత, పరస సత్యనారాయణ జీవితం ఆదర్శప్రాయమని సిఐటియు రాజధాని డివిజన్ కమిటి అధ్యక్ష, కార్యదర్శి ఎం.రవి, ఎం.భాగ్యరాజు అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్ల విస్తృత స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రవి, భాగ్యరాజు మాట్లాడుతూ, కార్మికుల్లో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి ముందుండి పనిచేస్తున్నది సిఐటియు యూనియన్ అని, కార్మికులకు ఏ సమస్యలు వచ్చినా ముందుగా గుర్తొచ్చేది సిఐటియు యూనియన్ అని అన్నారు. సిఐటియు యూని యన్‌ని స్థాపించడంలో ముఖ్య భూమిక పోషించిన పరస సత్యనారాయణ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తెనాలి, దుగ్గిరాల,గుంటూరులో చదివారని, కార్మికుల సమ స్యలపై ముందుండి పని చేశారని అన్నారు. గుంటూరు జిల్లాలో పరస సత్యనారాయణ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఉత్సవాల్లో కార్మికుల oదరూ పాల్గొనాలని కోరారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సబ్‌స్టేషన్ 11 కెవి లైన్లో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎడిఇ ఎం.శ్రీనివాసరావు, ఎఇ వెంకయ్య శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సింది కోరారు.

దోమల నియంత్రణపై అవగాహనకు ఎగ్జిబిషన్



నియంత్రణా చర్యల పోస్టర్‌ను చూపుతున్న వైస్‌చైర్మన్, ఆరోగ్య సిబ్బంది

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలో దోమల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు స్థానిక చినరావూరు సత్యనారాయణ పార్క్ వద్ద శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. పుర పాలక సంఘం, మలేరియా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రద ర్శనలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ పాల్గొన్నారు. దోమలు వృద్ధి చెందే విధానం, వాటి నియంత్రణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ప్రయో గాత్మకంగా అవగాహన కల్పించారు. దోమల వృద్ధితో మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయో కూడా వివరిస్తూ, సందర్శకులకు కరపత్రాలు పంచారు.

సిపిఎం అభిమాని చిట్టెమ్మ కన్నుమూత



చిట్టెమ్మ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితరులు

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడుకు చెందిన సిపిఎం అభిమాని మద్దూరు చిట్టెమ్మ (74) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. ఈమె కుమారుడు సిపిఎం శాఖ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగాను పనిచేస్తున్నారు. ఆమె భౌతికకాయానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యాదర్శి పాశం రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నాయకులు డి రమేష్ బాబు, మద్దన వెంకటేశ్వర్లు, కొత్త శివరావు, చుక్కా యానాదులు, కొలక లూరి బాబు, కన్నెగంటి చంద్రరావు తదితరులు నివాళులర్పించారు. శనివారం ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు పెదనందిపాడులో నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

శ్రీనివాసరావు మాస్టారుకు నివాళి



వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఎస్ ఎస్ చెంగయ్య

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

అమరజీవి అప్పికట్ల శ్రీనివాసరావు మాస్టారు ఆశయాలను, లక్ష్యాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అన్నారు. మండలంలోని కాజా సిపిఎం కార్యాలయంలో జరిగిన శ్రీను మాస్టారు ఏడవ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం నాయకులు ఈదా ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. చెంగయ్య మాట్లాడుతూ గ్రామంలో 50 ఏళ్ల పాటు గ్రామ పంచాయతిని ఆదర్శంగా సిపిఎం ఆధ్వర్యంలో నడిపారని, గ్రామ అభివృద్ధి కోసం మాస్టారు ఎంతో కృషి చేశారని చెప్పారు. లాభా పేక్ష లేకుండా అభివృద్ధి ని చేపట్టి గ్రామానికి నిర్మల పురస్కారాన్ని అందుకున్నారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్య అవసరాల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. సామాన్యుల జీతాలు మాత్రం పెరగడం లేదని ఆకాశాన్ని అందుతున్న ధరలతో ఆర్థిక సంక్షోభంతో పేదల జీవితాలు దుర్భరంగా తయారవుతున్నాయన్నారు. లాభాలు అర్జించే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ స్వ లాభాలు పొందుతున్నారని పేర్కొన్నారు. మణిపూర్ దారుణాలపై కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రానికి నష్టాలు కలిగించిన బిజెపిని అధికార,ప్రతిపక్షాలు వ్యతిరేకించకపోవడాన్ని విమర్శించారు.శ్రీను మాస్టారు కుమారుడు శ్రీకాంత్ మాటాడుతూ గ్రామ అభివృద్ధిలో, గ్రామానికి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకురావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో టి.ప్రసాద్ రెడ్డి, బి.కోటేశ్వరి, సత్యమారెడ్డి, ఎస్.విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ ఎ.రోశమ్మ, ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రతి ఇంటికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' వర్తించేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు అన్నాబత్తుని శివ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఎఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, ఆరోగ్య కార్యకర్తలు, గృహ సారథులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సురక్ష ద్వారా వైద్యులచే ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసే విషయాన్ని చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోగులకు నెల వారి మందులు ఇంటి వద్దకే వచ్చి అందజేస్తామని దీర్ఘకాలిక రోగులను గుర్తించి జిల్లా వైద్యశాలకు పంపించి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి ఎంపీడీవో విజయలక్ష్మి వైద్యులు చికాల లక్ష్మీ సుధా ,ప్రియాంక పాల్గొన్నారు **తాడికొండ:** నిడుముక్కలలోని దళితవాడలోని కుటుంబాలను వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పరా మర్శించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. 30వ తేదీన గ్రామంలో నిర్వహించే హెల్త్ క్యాం పును వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో అత్తోట దీప్తి, తహశీల్దార్ ఫణీంద్ర బాబు, సర్పంచ్ మాదాసు రత్న కుమారి యేసు రత్నం, మాజీ ఎంపిపి బండ్ల పున్నారావు, బాకీ వెంకటస్వామి పాల్గొన్నారు.



'జగనన్న ఆరోగ్య సురక్ష' గురించి వివరించి చెబుతున్న కత్తెర సురేష్‌కుమార్



భవన యజమానులకు టిడిఆర్ బాండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని జి బి సి రోడ్డు విస్తరణలో భాగంగా గృహాలు, షాపులు కోల్పోయిన యజమానులకు నష్టపరిహారం కింద ప్రభుత్వం టిడిఆర్ బాండ్లను అందజేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వారికి అందజేశారు. నష్టపరిహారం ప్రతి ఒక్కరికి అం దించే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారని, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

అంక వరప్రసాద్ కు ఘన నివాళి



ప్రజాశక్తి-మంగళగిరి

టిడిపి నాయకులు ఆరుద్ర అంక వరప్రసాద్ 9వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్.అబద్దయ్య, పి.శ్రీనివాసరావు, తోట పార్థసారథి, దామర్ల రాజు, షేక్ రియాజ్ పాల్గొన్నారు.



జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి

దుర్గగుడి ప్రత్యేక ఆహ్వాన కమిటీ మెంబర్‌గా ఎన్నికైన జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డిని తాడే పల్లిలోని ఆయన కార్యాలయంలో మంగళ గిరి వైసిపి నాయ కులు కలిసి అభినందించారు. శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. భవిష్యత్తులో మంచిగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, జి.శ్రీనివాస రావు, ఎస్.సురేష్, గోలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆదర్శం

పంచాఅతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ బాలూనాయక్

ప్రజాశక్తి-గుంటూరు

ఇంజినీర్లకు మోక్షగుండం విశ్వేశ్వర్య జీవితం ఆదర్శమని పంచాయితీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ బి.బాలూనాయక్ అన్నారు. శుక్రవారం పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి సందర్భంగా ఇంజినీర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాలూనాయక్, పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీరు కె.అమరనాథ్‌రెడ్డి, జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ జి.బ్రహ్మయ్య, పిఆర్ ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి.మురళీకృష్ణ నాయుడు, పర్చూరు క్వాలిటీ కంట్రోలు ఇఇ జి.అశోక్, రాష్ట్ర డిప్లమో ఇంజినీర్స్ కార్యదర్శి బి.రత్నప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్లకు భవన నిర్మాణాలు, యుపివిసి కిటికీలు, భవనాలు రిపేర్లపై, సాంకేతిక అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇఇ జెడ్.రమేష్, పిఆర్ ఇంజినీర్లు, విశ్రాంత ఇంజినీర్లు పాల్గొన్నారు.


మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పిఆర్ ఇంజినీర్ ఇన్ చీఫ్ తదితరులు


డాక్టర్ వీర రాఘవరావును సన్మానిస్తున్న స్కూల్ డైరెక్టర్

సుమేధా స్కూల్లో ఇంజినీర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో శుక్రవారం ఇంజినీర్స్‌డే సందర్భంగా 'ప్లానింగ్ ఫర్ సక్సెస్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ డాక్టర్ వీర రాఘవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య గుణగణాలు, ఇంజినీర్స్‌డే ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులందరూ క్రియేటర్లే

ప్రజాశక్తి-గుంటూరు

ఇంజినీరింగ్ విద్యార్థులందరూ క్రియేటర్లేనని బెంగళూరులోని యూఆర్ రావ్ శాటిలైట్ సెంటర్, ఇస్రో ఆర్ అండ్ క్యూఏ మెకానికల్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ హెడ్ మహేందర్ పాల్‌సింగ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం ఇంజినీర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్ పాల్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో డాక్టర్ అనిల్‌కుమార్ టెంటు, విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు ప్రసంగించారు.


వడ్లమూడి విజ్ఞాన్‌లో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందచేస్తున్న మహేంద్రపాల్ సింగ్, తదితరులు


సెల్ఫీ దిగుతున్న విద్యార్థులు

విద్యాసంస్థల్లో స్వచ్ఛలీగ్ సెల్ఫీ కార్యక్రమం

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో నగరంలోని విద్యార్థులు పెద్ద ఎత్తున భాగస్వాములు అవుతున్నారని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో భాగంగా జరుగుతున్న ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0 సెల్ఫీ కార్యక్రమం నగరంలోని పలు విద్యా సంస్థల్లో జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియన్ స్వచ్ఛ లీగ్ **2.0" https://innovateindia.mygov.in/islseason** యాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని, పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులు యాప్‌లో సెల్ఫీ దిగి అప్‌లోడ్ చేస్తూ నగరానికి జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంక్ వచ్చేదానిలో భాగస్వాములు అవుతున్నారన్నారు. వార్డు సచివాలయాల వారిగా కార్యదర్శులు, నోడల్ అధికారులు, డిప్యూటీ కమిషనర్లు తమ పరిధిలోని విద్యా సంస్థలు, వాకింగ్ ట్రాక్ ల్లో విద్యార్థులు, ప్రజలకు స్వచ్ఛ లీగ్ పై అవగాహన కల్గిస్తున్నారన్నారు. శని, ఆదివారం కూడా ఈ సెల్ఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆదివారం బిఆర్ స్టేడియంలో మెగా సెల్ఫీ కార్యక్రమంలో యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

జిజిహెచ్‌లో జనరిక్ మందుల షాపునకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పేద రోగులకు అండగా ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో జనరిక్ మందుల షాపు కు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో జనరిక్ మందుల షాపు ల్లో తక్కువ ధరకే మందులను అందించాలని కోరారు. ఆసుపత్రి అభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అయిదు కోట్లు కేటాయించిందన్నారు. అందులో భాగంగా 40 కోట్ల తో 20 పడకల తో వెంటిలేటర్ ఐ సి యు ను నిర్మిస్తున్నామని ఆయన చెప్పారు. స్టెప్ డౌన్ వార్డు ను ఆధునీకరిస్తున్నామని అందువల్ల జనరిక్ మందుల షావును మరో చోట కు తరలించి శంకుస్థాపన చేసినట్లు ఆయన చెప్పారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి ఎస్ ఎస్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ మేనేజర్ కె పున్నారావు, జెనరిక్ మెడికల్ షాప్స్ ఇంచార్జి షంషీర్, శారమ్మా పాల్గొన్నారు.



ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 21 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి సంబంధిత అధికారులు తీసుకుంటున్న చర్యలపై 15 రోజుల్లో యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను కలెక్టర్ కార్యాలయానికి అందించాలని సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లో జెసి రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలిత, యం. వెంకట శివరామి రెడ్డితో కలసి ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులకు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పాల్గొని వారి నుండి 21 ఫిర్యాదులను స్వీకరించారు. జెసి మాట్లాడుతూ అధికారులు ప్రతి ఒక్కరూ స్పందనకు హాజరు కావాలని, కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరు కాకూడదని చెప్పారు. తొలుత జులై, ఆగస్టు మాసాలలో నిర్వహించిన ఉద్యోగుల స్పందనలో అందిన ఫిర్యాదుల పరిష్కారంపై జెసి శాఖల వారీగా సమీక్షించారు.

రూ. 34.30 లక్షల బయో స్టిమ్ లెంట్స్ స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు ఆటో నగర్ ఫేస్-4లో అనుమతులు లేకుండా బయో స్టిమ్ లెంట్స్ తయారు చేసి అమ్ముతుండగా విజిలెన్సు, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు శుక్రవారం దాడి చేసిపట్టుకున్నారు. రైతులను మోసగిస్తున్నారని వచ్చిన సమాచారంతో విజిలెన్స్ అధికారులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలసి విజేత అగ్రిటెక్ సంస్థ నిర్వహాకులు నల్లబోలు సీతారామయ్య 2 రకాల ఉత్పత్తులు తయారు చేయించి విక్రయిస్తున్నాడని గుర్తించారు. రేంజ్ , టెర్రర్ ప్లస్ అనే బయో స్టిమ్ లెంట్స్ తయారు చేసి మార్కెటింగ్ చేయుటకు రెడీ గా ఉన్న సరుకును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. 3 రమ్ములలో రా మెటీరియల్‌ను గుర్తించి సీజ్ చేశారు. ఒకొక్క రమ్ములో 250 లీటర్ల చొప్పున మొత్తం 750 లీటర్లు, నీమ్ ఆయిల్, నైట్రో బెంజ్, ఫిష్ ఆయిల్ మిశ్రమము, 30 లీటర్ల కాలాంజీ ఆయిల్ 25 కేజీల డెల్టా మెత్రీన్ పౌడర్ స్వాధీనం చేసుకున్నారు. డెల్టా మెత్రీన్ పురుగు మందులను కలిపి "బయో స్టిమ్ లెంట్స్ పౌడర్" తయారు చేయుటకు 50 కేజీల క్యూమిక్ పౌడర్, 25 కేజీల అమినో ఆసిడ్ పౌడర్ వినియోగించేందుకు సిద్ధంగా ఉండగా దాడిచేసిపట్టుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లానుంచి ఉత్పత్తులు ఇక్కడికి రప్పిస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా అనధికారికంగా తయారు చేసి విక్రయిస్తున్నారు. మొత్తం బయో స్టిమ్ లెంట్స్ 1021.95 లీటర్లు, వాటి తయారీకి ఉపయోగించే ముడిసరుకులను, తయారీ, ప్యాకింగ్ మరియు



సీలింగ్ మెటీరియల్స్ ను రూ. 34.30 లక్షల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా బయో స్టిమ్ లెంట్స్ తయారు చేయుచున్న నల్లబోలు సీతారామయ్య పై క్రిమినల్ చర్యలు చేపట్టవలసినదిగా స్థానిక వ్యవసాయ అధికారులను విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ జె. వాసంతి, సబ్ ఇన్స్పెక్టర్ ఎం. రామచంద్రయ్య పాల్గొన్నారు.

రూ.రెండు కోట్లతో రైతు బజారు నిర్మాణం

బృందావన్‌గార్డెన్స్‌లో విక్రయదారులకు తీరనున్న కష్టాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని బృందావన్‌గార్డెన్స్‌లో రైతు బజార్ నిర్మాణం కోసం రూ.2 కోట్లు కేటాయిస్తూ మిర్చి యార్డు పాలక మండలి శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అధ్యక్షతన పాలకమండలి తొలి సమావేశంలో ఆమోదం తెలిపారు. సమావేశంలో ఎక్స్ అఫిషియో మెంబరు, మేయర్ కావటి మనోహర్ నాయుడు, వైస్‌చైర్మన్ సుభాని, యార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశం తరువాత చైర్మన్ నిమ్మకాయల మీడియాతో మాట్లాడుతూ యార్డులో రూ.189 కోట్ల నిధి ఉందన్నారు. రైతులకు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కృష్ణనగర్-బృందావన్‌గార్డెన్స్ మధ్య ఉన్న రైతు బజారులో దుకాణాలు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.2 కోట్లు కేటాయించనున్నట్టు



వివరించారు. యార్డులో రైతులకు టాయ్‌లెట్స్ నిర్మాణం, మినరల్ వాటర్ ప్లాంట్‌నిర్మాణం, సిసి కెమెరాలు ఏర్పాటు, పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సమావేశంలో చర్చించామని తెలిపారు. మచ్చుకాయలు,శ్యాంపిల్స్ తీసి రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

'చంద్రబాబు అరెస్టు రాజ్యాంగ విరుద్ధం'

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామకమని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో అక్రమాలు జరిగితే సంబదిత అధికారులపై చర్యలు తీసుకోకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా నేరుగా ఆనాడు ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. మంత్రి మండలి తప్పు చేస్తే విచారణ చేసే అధికారం న్యాయస్థానాలకు తప్ప దర్యాప్తు సంస్థలకు ఉండదన్నారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించుకొని ప్రతిపక్షాల నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ పలు ఇబ్బందులకు గురి చేయడాన్ని పౌర సమాజం గమనిస్తుందన్నారు.

నోటీసులు ఇవ్వడం సరికాదు

మేయర్‌కు విన్నవించిన పొత్తూరు వాసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగర పాలక సంస్థ 26వ డివిజన్ పరిధిలోని పొత్తూరు గ్రామంలో చెరువు కట్టపై గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 100 పేద కుటుంబాల వారిని వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం సరికాదని గ్రామస్తులు శుక్రవారం మేయర్ కావటి మనోహర్ నాయుడికి వినతిపత్రం సమర్పించారు. సంపత్ నగర్ లోని మేయర్ క్యాంపు



కార్యాలయంలో ఈ అంశంపై చర్చించారు. ఎప్పటినుంచో ఉంటున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించి మిగతా ప్రాంతాన్ని ఆధునీకరణ కింద చేపట్టాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ శ్యామల బ్రహ్మారెడ్డి,పొత్తూరు గ్రామ పెద్దలు మేల్పూరి కష్ణ,మేల్పూరి నారాయణ, ముద్రబోయిన ఆదిశేషు, తాడిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మన్నె శ్రీనివాసరావుకు అక్కినేని పురస్కారం

23న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అక్కినేని శతజయంతి వేడుకలు

ప్రజాశక్తి - గుంటూరు

తెలుగు సాహిత్య, కళా రంగాలకు గత నాలుగు దశాబ్దాలుగా సాహితీవేత్తగా, నటప్రయోక్తగా, చరిత్ర పరిశోధకునిగా, ఎన్టీఆర్ కళాపరిషత్ వ్యవస్థాపకునిగా నిరూపమాన సేవలు అందిస్తున్న మన్నె శ్రీనివాసరావుకు అక్కినేని అంతర్జాతీయ ప్రత్యేక పురస్కారం అందిస్తున్నట్లు 'అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' సంస్థ అధ్యక్షులు మురళి వెన్నం తెలిపారు. అక్కినేని శతజయంతి వేడుకలలో భాగంగా వివిధ రంగాలలో లబ్ధప్రతిష్టులకు తమ సంస్థ తరపున ఆయనకు ఈ పురస్కారాన్ని ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు గుంటూరులోని



వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అందించనున్నట్లు తెలిపారు.

శ్రీనివాసరావు జీవిత నేపథ్యం

బాపట్ల జిల్లా చుండూరుపల్లికి చెందిన మన్నె శ్రీనివాసరావు రేపల్లె జీవిత బీమా సంస్థలో హయ్యర్ గ్రేడ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. పాఠశాల విద్యలో ఉన్నపుడు 'ఎత్తుకుపై ఎత్తు' నాటిక ద్వారా ఎకకాలంలో నటునిగా, రచయితగా రంగస్థల ప్రవేశం చేశారు. అప్పటి నుండి దేశ వ్యాపితంగా జాతీయ, అంతర్జాతీయ వేదికలపైన 177 వందల ప్రదర్శనలు ఇచ్చారు. నటునిగా అశోకుడు, బుద్ధుడు, గిరీశం, చాణక్యుడు, వాలేశ్వరరావు, శివమూర్తి పాత్రలు ధరించిన శ్రీనివాసరావు పలు పురస్కారాలు పొందారు. కళావాచస్పతి, పద్మభూషణ్ కొంగర జగ్గయ్య, పాతూరి మత్యుంజయశాస్త్రి, పద్యాల గోపిచంద్రస్వామి వంటి గురువుల వద్ద శిష్యరికం చేసిన ఆయన, సాహిత్య ప్రక్రియలలోని మెళకువలను నేర్చుకున్నారు. నాటకం, చరిత్ర పరిశోధన, పద్య కావ్యము, విమర్శనాది ప్రక్రియలలో 60కు పైబడి గ్రంథాలను అత్యుత్తమ ప్రమాణాలతో రచించిన ఆయన, విమర్శక పండితుల నీరాజనలతో పాటు పలు ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. 'రేపల్లె చరిత్ర', 'భావపురి రంగస్థలి' వంటి పరిశోధనా గ్రంథాలు, 'దివ్య ధాత్రి', 'శిఖరిత మస్తకుడు', 'పలనాటి వైభవం' వంటి పద్య కావ్యాలు రచించారు. శ్రీనివాసరావు రచించిన 'సమ్రాట్ అశోక', 'బుద్ధం అశోకం బుద్ధం శరణం గచ్ఛామి', 'జీవన గీత', 'నడమంత్రపు సిరి' వంటి నాటికలు,నాటకాలు రచయితగా ఆయనకు విశేష ఖ్యాతిని తీసుకొచ్చాయి.

పారామెడికల్ పోస్టుల ప్రొవిజినల్ జాబితాపై వెబ్‌సైట్‌లో అభ్యంతరాలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ఖాళీగా ఉన్న పారా మెడికల్ ఒప్పంద/పొరుగు సేవల పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రొవిజినల్ లిస్టులపై స్వీకరించబడిన అభ్యంతరాలు, ఫిర్యాదులు, పరిష్కరించిన, తిరస్కరించిన జాబితాను http//www.gunturap.in/mh2023 సైట్‌లో ఉంచినట్లు డిఎంఅండ్‌హెచ్ఒ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన అనస్థీషియా టెక్నీషియన్ పోస్టుకు సంబంధించిన ఫిర్యాదులు/ అభ్యంతరాలు, పరిష్కరించిన/తిరస్కరించిన జాబితాను మాత్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు చెప్పారు. దీని గురించి ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు నుండి అనస్థీషియా టెక్నీషియన్ అభ్యంతరాల పరిష్కారం గురించి వివరణ రావాల్సి ఉందన్నారు. కావున అభ్యర్థులు జాబితాను ఈనెల 19వ తేదీలోగా ఆన్‌లైన్‌లో పరిశీలించాలని కోరారు.



చిర్రావూరు ఆర్‌బికెను సందర్శించిన రైతు సంఘం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సందర్శించారు. తాడేపల్లి మండల వ్యవసాయ అధికారి ఏ శ్రీనివాసరావు, రైతు భరోసా కేంద్రం అధికారి శాంతిశ్రీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిర్రావూరు గ్రామంలో పూర్తిస్థాయిలో ఈ -క్రాప్ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అధికారులను కోరారు. ఇప్పటికే వరి ఈక్రాప్ నమోదు చేసినట్లు అధికారులు రైతు సంఘం నాయకులకు వివరించారు . మిగతా పంటలు కూడా పూర్తిస్థాయిలో నమోదు చేస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం గ్రామ నాయకులు మేడూరి పాములు, పల్లపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



టోకెన్లు అందచేస్తున్న డిఎంఅండ్‌హెచ్ఒ

ఆరోగ్య కార్యకర్తలకు ఆరోగ్య సురక్ష టోకెన్లు అందజేత

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన టోకెన్‌బుక్‌లెట్స్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు ఆరోగ్యసిబ్బందికి అందచేశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఒ మాట్లాడుతూ ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో అనారోగ్యంతో బాధపడే వారికి ఈ టోకెన్లు అందచేసి, ఈనెల 30వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న మెడికల్ క్యాంపులకు హాజరయ్యే విధంగా చూడాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివగోపాల్, సిహెచ్ఒ ఆనందబాబు, డిపిఎంఒ జోసఫ్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



పోషణ మహోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

పోషణ మహోత్సవంలో భాగంగా 'ఎ' సెక్టార్ పరిధిలోని 1 ఏరియాలో సిడిపిఓ అనురాధ అధ్యక్షతన సెక్టార్ లెవెల్ లో బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లలు పౌష్టికాహార లోపం, రక్తహీనత కలిగిన పిల్లల తల్లులకు, గర్భిణులు, బాలింతలను సమావేశపరిచి చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, వైఎస్సార్ ఎస్పీ కిడ్స్ , వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా అందించే ఎస్.ఎన్.పి గురించి వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ డి. మరియ కుమారి పాల్గొన్నారు.



మోక్షగుండం విశ్వే శ్వరయ్యకు నివాళి

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలోశుక్రవారం ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వే శ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డేగా జరిపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ నదులకు ఆనకట్టలు నిర్మించి, దేశ ఆర్థికాబివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన ఘనత మోక్షగుండం విశ్వేశ్వరయ్యకే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విజయ్ కుమార్

'జడ శ్రావణ్ కు ప్రభుత్వం భద్రత కల్పించాలి'

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఏపి హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ప్రస్తుత హైకోర్టు న్యాయవాది, జై భీం భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పించాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జె.విజయ్ కుమార్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల నుండి తమ పార్టీ అధినేత శ్రావణ్ కుమార్ కు ప్రాణహాని ఉందని తక్షణమే ఆయనకు ఆయనకు భద్రత కల్పించాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న శ్రావణ్ కుమార్ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తున్నారు అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి - రొంపిచర్ల

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యమని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి.శివశంకర్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ లోతేట శివశంకర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం పేరు మార్చి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రవేశ పెట్టటం జరిగిందని అన్నారు. జిల్లాలో 28 మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువలో ఉండే సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టటం జరుగుతుందని అన్నారు. స్పందనలో వచ్చిన ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను బియాండ్ ఎస్ ఎల్ ఎ వరకు రాకుండా చూడాలని అన్నారు. ఒక రోజులో పరిష్కరించే సమస్యలను అదే రోజు పరిష్కరించాలని అన్నారు. వారం రోజుల్లో పరిష్కరించే అంశాలను సమయానికి అనుగుణంగా పరిష్కరించాలని అన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ లో రెవెన్యూ సంబంధిత సమస్యలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు పోకుండా చూడాలని అన్నారు. ప్రజలు సంతప్తి చెందేలా సేవలందించాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న ఆల్ అసిస్టెంట్లు ఆ సచివాలయ పరిధిలో ఉండాలని అన్నారు. అనుమతులు లేని లేఔట్లలో స్థలాలు కొనకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుండి అనుమతి పొందిన లే అవుట్ లలో మాత్రమే కొనుగోలు చేసుకోవాలని అన్నారు. అక్రమ లే అవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి 15 ఆర్జీలు వచ్చినాయి. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.శేషిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, తహశీల్దార్ జి.అంకారావు,ఎంపిపి గడ్డం బాలనాగమ్మ, జిల్లా అధికారులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

రీసర్వే పక్రియను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే పక్రియను వేగవంతం చేయాలనీ జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు.మండల తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం తనిఖీ చేసి ఆయన రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పలుదేవర్లపాడు గ్రామంలో రీసర్వే ప్రకియను పరిశీలించి మాట్లాడుతూ రైతులు రీసర్వే చేసే సమయంలో పొలాల వద్దే హద్దులు చూపించాలనీ భూమికి సంబంధించి డాక్యుమెంట్లు,రైతు మొబైల్ నెంబరు,ఆధార్ నెంబర్,ఫోటో,బ్యాంక్ అకౌంట్ తదితర వివరములను గ్రామ రెవిన్యూ అధికారులకు అందించాలనీ



తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భవానీ శంకర్,సర్వేయర్ శ్రీకాంత్,డిటి లక్ష్మీ ప్రసాద్, రెవెన్యూ, సర్వే, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక పురపాలక సంఘ కౌన్సిల్ హాల్లో కమిషనర్ సి.హెచ్. గోవిందరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతు జగనన్న సురక్ష కార్యక్రమము ఈ నెల 17 వరకు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరు గైన వైద్య సేవలు అందించే అవకాశ ముందన్నారు. షెడ్యూల్ ప్ర కారము వార్డు వాలం టీర్స్ , వార్డు హెల్త్ సెక్రటరీలు ఇంటింటికి వెళ్లి ఈ కార్యక్రమం గురిం చి అవగహన కల్పించాలని అన్నారు. ఏ మైనా ఆరోగ్య సమస్యలు ఉంటే కనుక సంబంధి త యాప్లో నమోదు చేసి మెడికల్ క్యాంపునకు తీసుకువచ్చేందుకు తగు చర్య లు తీసుకోవాలని అన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి పౌరుడి చేత ఆరోగ్యశ్రీ యాప్ను డౌన్లోడ్ చేయించి, వాటి ఉపయోగాలను వివరించాల్సిందిగా సూచించారు. సమీక్షలో మునిసిపల్ డిఇటి.రమణ, పట్టణ పిహెచ్సిల మెడికల్ ఆఫీసర్స్, శానిటరి ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వివిఐటిలో ఇంజనీర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-తెనాలి

వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో శుక్రవారం ఇంజనీర్స్ డే నిర్వహించారు. కళాశాల విద్యార్థి విభాగాలైన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్, ఐఐసీ, ఏసియన్, నిర్మాణ ద్రష్ట, సేమ్, ఐఈటిఈ సంయుక్త ఆధ్వర్యంలో రివర్స్ కోడింగ్, మైండ్ మార్టియన్స్, టిక్ టాక్, సర్క్యూట్ ఎరా, క్యాడ్ కాంటెస్ట్, సివిల్ హంట్ వంటి 18 సాంకేతిక అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. నిర్మాణ ద్రష్ట విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ప్రాక్టికల్ ఇంజనీరింగ్ నాలెడ్జ్ అంశంపై పబ్లిక్ హెల్త్ డిఈఈ కే శ్రీనివాస్ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ప్రాజెక్టు నిర్మాణంలో దశల వారి అంశాలను విద్యార్థులకు ఆయన



వేడుకల్లో పాల్గొన్న ఏపీ జెన్కో చీఫ్ నరసింహ కుమార్ తదితరులు

వివరించారు. ముఖ్యఅతిథిగా ఏపీ జెన్కో చీఫ్ వి నరసింహ కుమార్ పాల్గొన్నారు. వివిఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ ఇంజనీర్లుగా దేశానికి ఖ్యాతి తెచ్చే విధంగా విద్యార్థులు ఎదగాలన్నారు.

వర్సిటీ విసికి మరో అవార్డు

ప్రజాశక్తి-ఎఎన్యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ కు వైస్ ఛాన్సలర్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు లభించింది. మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్ ఈ అవార్డును రాజశేఖర్ కు ప్రకటించారు. ముంబై లోని మేకింగ్ ఇండియా ఎంప్లాయిబుల్ కాన్ఫరెన్స్ అండ్ అవార్డ్స్, ఇండియా ఎడ్యుకేషన్ ఫొరం ,ఇండియా ఎంప్లాయర్ ఫోరం, టీంలీజ్ ఎడ్యుటెక్ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విసి రాజశేఖర్ సేవలను గుర్తించి అవార్డును ప్రకటించారు. ఈనెల 8న జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవంలో ఈ అవార్డును రాజశేఖర్ కు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం టీం లీజ్ ఎడ్యుటెక్ ప్రతినిధులు వర్సిటీకి చేరుకొని వీసీ రాజశేఖర్ కు అవార్డును అందజేయడం జరిగింది. పరిశ్రమ నిపుణులతో కూడిన స్వతంత్ర జ్యూరీ ప్యానెల్, విద్యా మరియు ఉపాధి ప్రయత్నాల పట్ల నిరంతర నిబద్ధత, విద్యార్థుల జీవితాలపై ప్రభావం చూపినందుకు అవార్డును అందజేశారు. వ్యక్తిగత శ్రేష్టత ఆవిష్కరణలు విద్యా, ఉపాధి నైపుణ్యం వంటి రంగాలలో ఆధిపత్యం కనబరిచిన వారికి ఈ అవార్డును అందిస్తారు. టీం లీజ్ ఎడ్యుకేట్ డ్యూటీ వ్యవస్థాపకుడు సీఈవో శాంతనురూజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా ఉపాధి మధ్య అంతరాన్ని తగ్గించడంలో వ్యక్తులు సంస్థలు చేసిన ప్రయత్నాలను గుర్తించి వారిని సన్మానించడం జరుగుతుందన్నారు. ఇదే కోవలో వీసి రాజశేఖర్ ఉండటం గమనార్హం . ముంబైలో జరిగిన అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో 200 కార్పోరేట్లు, 250 యూనివర్సిటీల ప్రతినిధులు 450 నామినేషన్లు ఈ అవార్డుకు రాగా వైస్ ఛాన్సర్ కేటగిరీలో రాజశేఖర్ ను ఎంపిక చేయటం హర్షించదగ్గ విషయం. భారతదేశం అభివద్ధి దిశగా



సాగిస్తున్న ప్రయాణంలో గణనీయమైన కషి చేస్తున్న వ్యక్తులను ఈ అవార్డులో భాగస్వామ్యం చేయడం గమనార్హం. అకడమిక్ ఎక్సలెన్స్ మరియు నాయకత్వం యొక్క ముఖ్యమైన గుర్తింపులో వీసీ రాజశేఖర్ ఈ అవార్డును గెలుచుకున్నారు . ఉన్నత విద్య పట్ల ఆయనకున్న నిరాడంబరమైన అంకిత భావానికి, ఖచ్చితత్వానికి భారతదేశాన్ని ఉద్యోగ అవకాశాలుగా మార్చడంలో ఆయన చేసిన ప్రశంసనీయమైన ప్రయత్నాలకు అవార్డు దక్కిందని చెప్పారు. రాజశేఖర్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దేశ నలుమూలల నుండి విద్యార్థులను మరియు పండితులను ఆకర్షించే విజ్ఞానం విద్యా నైపుణ్యాకి ఒక వెలుగుగా నిలుస్తుంద న్నారు. పరిశోధన ,నూతన ఆవిష్కరణ నేర్చుకోవడం కోసం అవసరమైన వాతావరణాన్ని పెంపొందించడంలో, అంకితభావాన్ని చూ పటంలో విశ్వవిద్యాలయాన్ని భారతదేశంలోని ఉన్నత విద్యలో అగ్రగామిగా నిలవడంలో రాజశేఖర్ చేస్తున్న కషి ఎంతో విలువైనదని కొని ఆడారు. ఈ సందర్భంగా రేక్టార్ ప్రొఫెసర్ పి .వరప్రసాద్ మూర్తి, రిజిస్టర్ ప్రొఫెసర్ బి. కరుణ, ఓ ఎస్ డి ప్రొఫెసర్ సునీత, సిడిసి డిన్ మధుబాబు ,ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ,కోఆర్డినేటర్లు తదితరులు బిసి రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు .

నేడు, రేపు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్

ధూళిపాళ్ల లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహణ



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ శని, ఆదివారాల్లో మండలంలోని ధూళిపాళ్ల లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ సిహెచ్.పావని తెలిపారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం సత్తెనపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ దేశంగాని, రాష్ట్రం గాని అభివృద్ధి చెందాలంటే అందుకు ప్రధానం సాధనం విద్యన్నారు. అయితే విద్యను ప్రైవేటు పరం చేసి పేదలకు, బాలికలకు విద్యను దూరం చేస్తున్నారని ప్రభుత్వాలను విమర్శించారు. రాష్ట్రంలో చదువుకునే అమ్మాయిల సంఖ్య తగ్గిందని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. బాలికల సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. శానిటరీ ప్యాడ్స్ పైన 6 జీఎస్టీ రద్దు చేయాలని, హాస్టల్స్‌లో విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో గోవుకు ఉన్న రక్షణ స్త్రీకి లేదని, మహిళా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. బాలిక విద్యాభివృద్ధి, విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలు, విద్యారంగ సమస్యలపై రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌లో చర్చిస్తామని, భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా గర్ల్స్ కన్వీనర్ కె.నవిత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్, ఉపాధ్యక్షులు అమూల్య, రమాదేవి పాల్గొన్నారు.

రుణాల కోసం లీడ్‌బ్యాంక్ వద్ద 27న ధర్నా

- కౌల్దార్లందరికీ రుణాలివ్వాలి
- దేవాదాయ భూముల సాగుదార్లకు దక్కని కార్డులు : కౌలురైతు సంఘం


మాట్లాడుతున్న రాధాకృష్ణ, తదితరులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

గుర్తింపు కార్డులు మంజూరు చేసిన కౌలు రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టి.హనుమంతరావు అధ్యక్షతన కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. రాధాకృష్ణ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పల్నాడు జిల్లాలోని పంటలు, కరువు పరిస్థితులపై అధికారులతో చర్చించి వర్షాభావ మండలాలను గుర్తించి, ప్రభుత్వం వెంటనే ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులందరికీ కౌలురైతు కార్డు ఇస్తామని ఉన్నత స్థాయి అధికారులు చెప్పినా కింది స్థాయిలో పూర్తిగా అమలు కావడం లేదని తెలిపారు. కార్డులు మంజూరు చేసిన వారికి కూడా బ్యాంకులు రుణాల మంజూరులో జాప్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో రుణాల కోసం ఈ నెల 27న లీడ్ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తామని ప్రకటించారు. ఖరీఫ్ సీజన్ ముగిసినా ఇంకా కొన్ని ప్రాంతాల్లో పంటలు వేసే విషయంలో రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో రబీలోనైనా వారికి కావలసిన విత్తనాలను సబ్సిడీపై రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితులు ఉన్న ప్రాంతాల్లో వెంటనే ఉపాధి హామీ పనులను ప్రారంభించి వ్యవసాయ కార్మికులు, ఇతర ప్రజానీకానికి పనులు కల్పించి ఆదుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 16 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని, జెఎల్‌జి గ్రూపులను ఏర్పాటు చేసి పంట రుణాలు ఇప్పించేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పి.మహేష్, అమరలింగేశ్వరరావు పాల్గొన్నారు.



వచ్చేనెల 15న రజక ఆత్మగౌరవ మహాసభ

ప్రజాశక్తి -అమరావతి

సమస్యల పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకతీతంగా రజకులు ఐక్యం కావాలని, వచ్చేనెల 15న జరిగే రజక ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పాతపాటి అంజిబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన అమరావతిలోని రజక కాలనీలో నిర్వహించిన సమావేశానికి వైసిపి నాయకులు, పంచాయతీ 4వ వార్డు సభ్యులు వి.శ్రీలతపుల్లారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంజిబాబు మట్లాడుతూ రజకులకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా రజకులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో కనీసం ఆరు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని ఎన్నికల ముందు అన్ని రాజకీయ పార్టీలు మాయ మాటలు చెప్పి ఎన్నికల తర్వాత అమలు చేయడం లేదని విమర్శించారు. సమావేశంలో కె.శ్రీనివాసరావు, పి.సాంబశివరావు, ఎం.నాగేశ్వరావు, జి.శ్రీనివాసరావు, వి.ఆంజనేయులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ పితామహుడు విశ్వేశ్వరయ్య

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఇంజినీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ అన్నారు. మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య 162వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న మోక్షగుండం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ప్రాజెక్ట్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ గేమ్స్ కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ చాటిన వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల ఫౌండర్ ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ మహామేధావి, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ఆయన సమగ్ర జల విధానాన్ని అమలు చేశారన్నారు. భావి ఇంజినీర్లకు మోక్షగుండం ఆదర్శం అన్నారు. 1912లో మైసూర్ దివాన్‌గా పనిచేసిన విశ్వేశ్వరయ్యకు యావత్ భారత జాతి ఆయన చేసిన కృషికి గాను భారతరత్న అవార్డు పొందారన్నారు. కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ మాట్లాడుతూ మోక్షగుండం జయంతిని ఇంజినీరింగ్ విభాగంలోని అన్ని విద్యార్థులు అధ్యాపక సమక్షంలో జరపటం ఆనందంగా ఉందన్నారు.

ఇదిలా ఉండగా నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలో గల ఎఎం రెడ్డి కళాశాలలో, కోటప్పకొండ రోడ్డులోని నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో, చిలకలూరిపేట రోడ్డులోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం జయంతి సందర్భంగా ఇంజినీర్స్‌డే నిర్వహించారు. అద్భుతమైన కట్టడాలు కట్టి ఇంజనీర్ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎఎం.రెడ్డి కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి, నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌బాబు, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ మీరావలి కొనియాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో విద్యార్థులు కొత్త ఆవిష్కరణలకు రూపకల్పన కొత్త ప్రయోగాలతో రాణించాలని సూచించారు.

మృతురాలి కుటుంబానికి సంగం డెయిరీ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డిపాలేనికి చెందిన సంఘం డెయిరీ పాలకేంద్రం సభ్యురాలైన షేక్ హాజరబి (63) శుక్రవారం మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను డెయిరీ తరుపున అందించారు. ఆ కుటుంబానికి రూ.60 వేలను త్వరలో ఇస్తామని డెయిరీ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, సూపర్వైజర్ సుధీర్, కేంద్రం అధ్యక్షులు వెన్న సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

పనితీరు బాగోనందుకే బదిలీ : కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఓటర్ల జాబితా సవరణలో కొంతమంది తహశీల్దార్ల పనితీరు సంతృప్తికరంగా లేదని పల్నాడు జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పలుమార్లు సమావేశాలు నిర్వహించి పనితీరు మార్చుకోవాలని సూచించినా మార్పు ఉడడం లేదని, అందుకే కొంతమందిని బదిలీ చేశామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో కొంతమంది తహశీల్దార్ల పనితీరులో పురోగతి లేదని, లక్ష్యాలు మేరకు పని చేయలేదని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆం- 2024 ఆటంకం లేకుండా ఉండేందుకు పని సర్దుబాటు నిమిత్తం తహశీల్దార్లను మార్చామని తెలిపారు. కొన్ని మండలాల్లో డిప్యూటీ తహశీల్దార్లు, తహశీల్దార్ ఉన్నచోట తహశీల్దార్ స్థాయి అధికారులకు పని సర్దుబాటు ద్వారా నియమించినట్లు పేర్కొన్నారు. అంతేగాని బదిలీల్లో ఒత్తిడి, ఇతర కారణాలేమీ లేవని తెలిపారు.

ప్రతి ఇంట్లో ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవాలి

ప్రజాశక్తి - రెంటచింతల

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ఆరోగ్య కార్యదర్శులు ప్రతి ఇంటికీ వెళ్లి ఇంట్లోని వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎన్.కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఎఎన్ఎం, ఆశా, ఇతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు తన పరిధిలోని ఇళ్లల్లో వారికి ఆరోగ్య సురక్ష గురించి తెలియజేయాలన్నారు. ఎఎన్ఎం ఇంటింటికి వెళ్లి ఆరోగ్యం సరిగా లేని వారిని గుర్తించి ఏడు రకాల పరీక్షలు చేయాలని చెప్పారు. సమావేశంలో డాక్టర్ ప్రదీప్‌రెడ్డి, డాక్టర్ హేమ పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - పెదకూరపాడు

భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు ఉందని ఎంఇఒ ప్రసాదరావు అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సత్యనారాయణ, పివిడి ప్రసాదు, రాయపూడి సాంబశివరావు, న్యామతుల్లా, విజయ్ కుమారి, శ్రీనివాస్‌రెడ్డిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎ.శ్రీనివాసరెడ్డి, ఎం.రాధాకృష్ణ, నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

ప్రజాశక్తి - రెంటచింతల

క్రీడలతో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవచ్చని, మానసిక ఉల్లాసమూ లభిస్తుందని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ పీటర్ పాపయ్య అన్నారు. శుక్రవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, పరిస్థితులను ఎదుర్కొనే ధృఢ సంకల్పాన్ని నేర్పుతాయని చెప్పారు. శారీరకంగాను ఆరోగ్యంగా ఉంటారని, ప్రతిఒక్కరూ క్రీడలను తమ జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. మొత్తం పది పాఠశాలకు చెందిన బాలురులకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, పోటీలను నిర్వహించారు. ఎంఇఒ-2 శివనాగేశ్వరరావు, హెచ్ఎం శ్రీనివాసరావు, పిఇటిలు సురేషు, రవి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కిట్స్ కాలేజీలో ఇంజినీర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో శుక్రవారం ఇంజినీర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కళాశాల ఇన్నోవేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీర్ యువర్ డెస్టిని జర్నీ ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ లీడర్‌షిప్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా అమెజాన్ సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మేనేజర్ నేహా అరోరా, హజారే డేటా ఆర్‌అండ్‌డి టీం, మైక్రోసాఫ్ట్ రమణపాండే మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఏవిధంగా నూతన సాంకేతిక విప్లవానికి మూలమైందో వివరించారు. కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలు నేటితరం ఇంజినీర్లకు ఆదర్శమని చెప్పారు. సెక్రెటరీ కోయి శేఖర్ ప్రసంగించారు. కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ మహమ్మద్ జాన్‌సైదా తదితరులు పాల్గొన్నారు.


కిట్స్‌లో అతిథులను సన్మానిస్తున్న కళాశాల చైర్మన్ తదితరులు

ఆర్‌విఆర్ అండ్ జెసిలో టెక్నికల్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-గుంటూరు

అద్భుతాల సృష్టికర్తలు ఇంజినీరింగ్ విద్యార్థులేనని, ప్రతి విద్యార్థి మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఇంజినీర్స్‌డేని పురస్కరించుకొని కళాశాలలో టెక్నికల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, అధ్యాకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల యంత్రాలను, పరికరాలను కళాశాల ప్రాంగణంలో ప్రదర్శించి, వాటి పనితీరు సామర్థ్యాన్ని, తయాలరీలో వినియోగించిన పరికరాలు, అందుకు అయిన ఖర్చును విద్యార్థుల వివరించారు. టెక్నాలజీ దిశగా ప్రపంచ దేశాలు పరిగెడుతున్న తరుణంలో విద్యార్థులు తమ మేధాసంపదను దేశానికి అంకితం చేసి, ఆర్థిక పురోగతిలో భాగస్వాములు కావాలని కళాశాల రాయపాటి గోపాలకృష్ణ అన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ ప్రసంగించారు. అనంతరం ఎగ్జిబిషన్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఆర్‌విఆర్ ఎక్స్‌పోలో నమూనాల గురించి వివరిస్తున్న విద్యార్థులు

వర్సిటిలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఇంజనీర్స్ డే సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండా విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు మాట్లాడుతూ దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కట్టడాలు కట్టడంలో ఇంజనీర్స్ చాలా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శాస్త్రీయ ఆలోచనతో ప్రజలకు ఆధునిక అవసరాలను, ఆధునిక పరికరాలను సమకూర్చటంలో ఇంజినీర్స్ పాత్ర దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ఇంజినీర్స్ మేధో శక్తి ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్ ఆదిశేషు, యూనివర్సిటీ నాయకులు భాగ్యలక్ష్మి సిరి సంయుక్త కార్యదర్శి ఉదయ్ కిరణ్ సోషల్ మీడియా కన్వీనర్ శ్యామ్ కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

